



# ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఔదార్యం

- మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం
- క్షతగాత్రులకు అండగా నిలువాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆదేశం
- భోజనాలు, గ్రామాలకు వెళ్లేందుకు వాహనాలు సమకూర్చిన ఎమ్మెల్యే


# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

మంగళవారం | 21 జనవరి 2025 | 11 పేజీలు




## సూసైడ్ స్పాట్‌గా

# గోదావరి బ్రిడ్జి..!

8లో

- బ్రిడ్జిపై ఫెన్సింగ్ ఏర్పాటు కోసం వినతులు
- క్షణికావేశంలో నిర్ణయాలతో కుటుంబాలు ఛిద్రం
- ప్రాణాలకు తెగించి పాడుతున్న జాలర్లు
- గోదావరి బ్రిడ్జిపై రక్షణ చర్యలు శూన్యం
- బ్రిడ్జిపై పహారా కాస్తున్న బాసర పోలీసులు
- వరుస ఘటనలపై ఎస్పీ జానకీ షర్మిల ఫోకస్
- పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నా కలవర పెడుతున్న వరుస బలవనర్మణాలు..
- ఆత్మహత్యలకు ఒడిగడుతున్న అటు నిజామాబాద్ ఇటు ఆదిలాబాద్ జిల్లా వాసులు
- వారం వ్యవధిలో ఐదుగురి ప్రాణాలు కాపాడిన బాసర పోలీసులు
- తాజాగా మరొకరి బలవన్మరణం..



■ ప్రభాత సమాచారం, ముథోల్

జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకునే వారికి బాసర గోదావరి బ్రిడ్జి అడ్డాగా మారింది. గలగల పారే గోదారిలో దూకి ప్రాణాలు తీసుకుంటున్నారు. విద్యార్థులు గోదావరిలో దూకి తనువులు చాలిస్తున్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక నష్టాలు, అనారోగ్యం, చదువులో వెనుకబాటు కారణం ఏదైనా పరిష్కారం ఆత్మహత్యనే భావిస్తున్న అభాగ్యులు బాసర గోదావరి బ్రిడ్జినే ఎంచుకుంటున్నారు. చదువుల తల్లి సరస్వతీ మాత అనుగ్రహంతో జీవితంలో ఉన్నతస్థాయికి రావాల్సిన వారు గోదారిలో దూకి కాటికి పోతున్నారు. ప్రతీ సంవత్సరం 20 నుంచి 30మంది వరకు ఆత్మహత్య ప్రయత్నాలు చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. నిజామాబాద్, నిర్మల్, హైదరాబాద్, నాందేడ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి గోదావరి పరిసరాల్లో దూకి ప్రాణాలు పోగొట్టుకున్న కేసులు ఇటు నవీపేట్, అటు బాసర పోలీస్ స్టేషన్లలో అధికంగా నమోదవుతున్నాయి. ఇటీవల నిజామాబాద్ పట్టణం న్యాల్‌కల్‌కు చెందిన వేణు, అనురాధలు తమ కూతురితో సహా గోదావరిలో దూకగా అక్కడే ఉన్న స్థానికులు మహిళను కాపాడగా తండ్రి, కూతురులు గల్లంతయ్యారు. ఎంసెట్ కోచింగ్ తరగతులు అర్థం కావడం లేదని, పేరెంట్స్ ఆశలు తీర్చలేక పోతున్నాననే ఆవేదనతో నాగేపూర్‌కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి సూర్య తేజ గోదావరిలో దూకి ప్రాణాలు తీసుకున్నాడు. హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నంలో స్థానిక యువకులు రక్షించారు. సోమవారం నిజామాబాద్ జిల్లాకు చెందిన శివరాం అనే వ్యక్తి అనారోగ్యంతో కొడుకు చనిపోయాడని గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వారం రోజుల వ్యవధిలో బాసర పోలీసులు ఆత్మహత్యకు యత్నించిన వారిని కాపాడవారు.. కాని కొందరు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకొని కన్నవారికి, కుటుంబానికి తీరని శోకం మిగులుస్తున్నారు.



7

## డ్రైవర్ నిర్లక్ష్యంతోనే

# రోడ్డు ప్రమాదం

- రోడ్డు ప్రమాదంలో చికిత్స పొందుతూ ఇద్దరి మృతి
- నిర్లక్ష్య, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్
- పోలీసుల నిర్ధారణ
- ఉట్నూర్ ఏఎస్పీ కాజల్
- డ్రైవర్ అరెస్టు, కేసు నమోదు
- ఆదిలాబాద్ రిమ్స్‌లో చికిత్స పొందుతున్న 35 మంది
- బాధితులను పరామర్శించిన కలెక్టర్, ప్రజాప్రతినిధులు

నార్నూర్ రోడ్డు ప్రమాద బాధితులు చికిత్స పొందుతూ సోమవారం ఇద్దరు మృతి చెందారు. క్షతగాత్రులను అధికారులు, ప్రజాప్రతినిధులను పరామర్శించారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ప్రమాదం చోటు చేసుకుందని సోమవారం ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ వివరాలు వెల్లడించారు. గుడిహత్నూరు మండలం సూర్యగుడకు చెందిన 50 మంది ఆదివాసీలు వ్యానులో నార్నూర్ మండలంలోని కాప్లే దేవస్థానానికి స్నానాల నిమిత్తం బయలుదేరారు. కార్యక్రమం ముగించుకుని తిరిగి వస్తున్న క్రమంలో ఆదివారం సాయంత్రం వ్యాన్ బోల్తా పడింది. ఈ ఘటనలో డ్రైవర్ కనక శ్రీరామ్ లైసెన్స్ లేకుండా వాహనాన్ని నిర్లక్ష్యంగా నడిపి ప్రమాదానికి కారణమయ్యాడని తెలిపారు. ప్రమాదంలో దాదాపు 37 మంది ఆదివాసీలు గాయపడగా అందులో ఇప్పటివరకు ఇద్దరి మృతి చెందినట్లు వెల్లడించారు. ప్రమాదంలో గాయపడిన, మిగిలిన వారు రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని ఏఎస్పీ తెలిపారు.

వివరాలు 11లో



# జిన్నింగ్ మిల్లులో అగ్ని ప్రమాదం

- కుమ్రుభీం ఆసిఫాబాద్ జిల్లా జైనూర్ మండలంలో ఘటన
- వేల క్వింటాళ్ల పత్తి దగ్ధం
- రూ.కోటి నష్టం

జైనూర్ మండల కేంద్రంలోని సర్రాన్ జిన్నింగ్ మిల్లులో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. పత్తి విక్రయించేందుకు వచ్చిన ఐచర్ వాహనంలోని సైలెన్సర్ నుంచి వెలువడిన నిప్పురవ్వలు పత్తికి అంటుకుని మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలో మంటలు వ్యాపించడంతో పత్తి నిల్వలు దగ్ధమయ్యాయి. నిర్వాహకులు మంటలార్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చినా అప్పటికే వేల క్వింటాళ్ల పత్తి అగ్నికి ఆహుతైంది. ప్రమాదంలో రూ.కోటి పైగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది.

## పడియోరుకు

# వేళాయే..

11లో

- 'మెస్రం వంశీయుల' పాదయాత్రకు విరామం..
- ఆచారం ప్రకారం గ్రామాలకు తరలి వెళ్లిన వంశీయులు
- గ్రామ పొలిమేరలో గంగాజలం భద్రం..



## గ్రామ సభలను

# పకడ్బందీగా నిర్వహించాలి



## బ్యాంకుల భద్రతకు

# పటిష్ట చర్యలు

- బ్యాంకుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి
- పోలీసుల బ్యాంకులను ఆకస్మికంగా తీనిఖీ చేయాలి
- బ్యాంకర్ల సమావేశంలో నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల

బ్యాంకులు, ఏటీఎంల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ జానకీ షర్మిల సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన పోలీస్ కార్యాలయంలో అన్ని బ్యాంకుల అధికారులు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. పోలీసు సిబ్బంది వారి పరిధిలోని బ్యాంకులను తప్పని సరిగా ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు.

వివరాలు 11లో



# ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ - అర్జీలు స్వీకరించిన కలెక్టర్





**మంచిర్యాల, జనవరి 20 (ప్రభాత సమాచారం)** ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పై సంబంధిత శాఖల అధికారుల సమన్వయం తో క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశ గా చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాల యాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్, మంచి ర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావులతో కలిసి అర్జీదారుల నుండి దరఖా స్తులు స్వీకరించారు. నస్పూర్ మండలం కృష్ణ కాలనీకి చెందిన దొంతుల మొండయ్య తాను రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నానని, మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పిం చారు. మందమర్రి పట్టణం 3వ జోన్ పాల చెట్టు ఏరియాకు చెందిన బొంకూరి మల్లిక తన కుటుంబం 20 సంవత్సరాలుగా అద్దె ఇంట్లో నివసిస్తున్నామని, రెండు పడకల ఇల్లు మం జూరు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజే శారు. బెల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన కె. లక్ష్మణ్, ఇతరులు తమ దరఖాస్తులో బెల్లం పల్లి మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఉన్న 24 చెట్లను ఎలాంటి అనుమతులు లేకుం డా తొలగించడం జరిగిందని, ఈ విషయంపై తగు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కో రారు. బెల్లంపల్లి మండలం చంద్రవెల్లి గ్రామా నికి చెందిన అఖిలపక్ష నాయకులు తమ దరఖా స్తులో ప్రభుత్వం నూతనంగా మండలాలు ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా చంద్రవెల్లి గ్రామపం చాయతీని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని కోరారు. నస్పూర్ మండలం శ్రీరాం పూర్ కాలనీకి చెందిన పోలు మౌనిక తనకు నూతన రేషన్ కార్డు మంజూరు చేయాలని కోరుతూ అర్జీ సమర్పించారు. తాండూర్ మం డలం రేచిని గ్రామపంచాయతీ ప్రజలు తమ గ్రామంలో 5 వేల జనాభా ఉందని, ప్రజల సౌకర్యార్థం నూతన మీ -సేవ కేంద్రం ఏర్పా టు చేయాలని కోరుతూ దరఖాస్తు అందజే శారు. జైపూర్ మండలం రసూల్పల్లికి చెందిన కుమ్మరి ప్రశాంత్ జాతీయ రహదారి నిర్మా ణంలో భాగంగా చేపట్టిన భూ సేకరణలో తన భూమి, ఇల్లుతో సహా ఉన్నప్పటికీ వ్యవసాయ భూమిగా పరిగణించి తక్కువ నష్టపరిహారం లెక్కించారని, ఇంటి నివాస స్థలంగా పరిగ ణించి పరిహారం అందించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. కాసిపేట మండలం పల్లం గూడ గ్రామానికి చెందిన అల్లంల స్వామి తమ కుటుంబానికి చెందిన భూమికి సంబంధించి కోర్టులో కేసు కొనసాగుతుందని, ఇట్టి భూమికి రైతు భరోసా పథకం వర్తింపచేయవద్దని కోరుతూ దరఖాస్తు అందజేశారు. బెల్లంపల్లి పట్టణం కన్నాలబస్తీకి చెందిన బైరి కిరణకుమార్ తాను కొనుగోలు చేసిన ఇంటిలో వేరొకరు తమ సామాగ్రిని ఉంచి తన ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నారని, ఇట్టి స్థలానికి వారికి పట్టా మంజూరు ప్రక్రియ నిలిపివేసి తనకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. మంచిర్యాల పట్టణానికి చెందిన ఈ. సుమలత తాను ఇద్దరు పిల్లలతో ఒంటరిగా జీవిస్తున్నానని, నిరుపేద అయిన తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. తాండూర్ మండలం రేచిని గ్రామపంచాయతీకి చెందిన నాగుల అంజయ్య తాను పంట సాగులో అన్ని ప్రమాణాలను పూర్తిగా పాటించానని, తనకు పంటల మినహాయింపు వర్తింపచేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి త్వరిగతిన పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధి కారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి అభివృద్ధికి నిధులు కేటాయించాలని వినతి

**బెల్లంపల్లి, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని ఉన్నటువంటి 34 వార్డులలో బోర్ వెల్స్ సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలకు ఎంపీ నిధులు కేటాయించాలని పెద్దపల్లి పార్లమెంటు సభ్యులు గడ్డం వంశీకృష్ణకి వినతి పత్రం అందజేశారు. యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు పోచంపల్లి హరీష్. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు వెంకట్ యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాగర్ వర్మ, మండల అధ్యక్షుడు భామండ్ల రాకేష్, తదితరులు పాల్గొన్నారు.



# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

నూతన ప్రభుత్వ పథకాల అమలుకై రేపటి నుంచి గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ ఇండ్లు, నూతన ఆహార భద్రత కార్డులు (రేషన్ కార్డులు), రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల లబ్ధిదారుల ఎంపిక కోసం రేపటి నుంచి ఈ నెల 24 వ తేదీ వరకు గ్రామ, వార్డు సభలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించేలా గ్రామ సభల నిర్వహణకు ప్రత్యేకా ధికారులను నియమించి, అన్ని ఏర్పాట్లను పూర్తిచేశామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా మొదటి విడతగా ప్రతీ నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని తెలిపారు. పథకాల అమలు పై ప్రజలకు ఎటువంటి సందేహాలు ఉన్న గ్రామ సభల్లో అధికారులు నివృత్తి చేస్తారని తెలిపారు. గ్రామ, వార్డు సభలలో వివిధ పథకాలకు దరఖాస్తులను స్వీకరించడంతోపాటు ప్రజల నుంచి సలహాలు, సూచనలు తీసుకుంటామన్నారు.

# అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్

## అభ్యర్థుల నుండి దరఖాస్తుల స్వీకరణ

**మంచిర్యాల, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే అఖిల భారత సివిల్ సర్వీసెస్ టోర్నమెంట్లో భాగంగా 2024-25 సంవత్సరానికి గాను రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఆదేశాల మేరకు సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు), ఉద్యోగుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్వీరు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనదలచిన వారు ఈ నెల 23, 24 తేదీలలో హైదరాబాద్లో జరుగనున్న రాష్ట్ర స్థాయి టోర్నమెంట్లో పాల్గొని ఎంపిక కావలసి ఉంటుందని తెలిపారు. అథ్లెటిక్స్, క్రికెట్, చెస్ (పురుషులు, మహిళలు), క్యారమ్ (పురుషులు, మహిళలు), హాకీ (పురుషులు, మహిళలు), పవర్ లిఫ్టింగ్ (పురుషులు, మహిళలు), స్విమ్మింగ్ (పురుషులు, మహిళలు), టేబుల్ టెన్నిస్, వాలీబాల్ (పురుషులు, మహిళలు), వెయిట్ లిఫ్టింగ్ (పురుషులు, మహిళలు), బెస్ట్ ఫిజిక్, రెజ్లింగ్ గ్రీకో రోమన్, ఖో-ఖో, యోగ విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ (ప్రభుత్వ ఉద్యోగులు), ఉ ద్యోగులు ఈ నెల 21వ తేదీ మధ్యాహ్నం 2 గం॥ల లోపు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు. ఇతర వివరాలకు 9963539234 నంబర్లో సంప్రదించవ్చని, ఆసక్తి గల సివిల్ సర్వీసెస్ ఉద్యగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన అల్లోల

**సారంగాపూర్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

మండలంలోని చించొలి(బి) గ్రామానికి చెందిన భాస్కర్ రెడ్డి అనసూయ దంపతులు ఇటీవల మృతిచెందారు. విషయం తెలుసుకొన్న మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి సోమవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి మృతికి గల కారణాలను తెలుసుకొని ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. వీరివెంటా మాజీ జడ్పీటిసి ఫోరం జిల్లా అద్యక్షులు రాజేశ్వర్ రెడ్డి,మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు నల్ల వెంకటరామ్ రెడ్డి, మాజీ అడెల్లి టెంపుల్ చైర్మన్ ఐటి చందు, బన్సపెల్లి పిఎసిఎస్ చైర్మన్ రమణారెడ్డి, ఆలూరు పిఎసిఎస్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ, నాయకులు భూమేష్, సాయి



కృష్ణ, చాట్ల కాశీ నాథ్, చందు, కిషన్, మార్కెట్ కమిటీ డైరె క్టర్ హమ్మద్ ముక్తేర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు షేక్ శేఫిక్ తదితరులు ఉన్నారు.

# ఇంటింటి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఇచ్చోడ మండలంలో సర్వేను పరిశీలించిన కలెక్టర్

**ఇచ్చోడ, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసాపై జరుగుతున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆదేశిం చారు. సోమవారం ఇచ్చోడ మండలంలోని నర్సాపూర్‌లో కొనసాగుతున్న సర్వే తీరును జిల్లా కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. సర్వేలో ఎదురవుతున్న సమస్యలను సర్వే టీంలతో మాట్లాడి కలెక్టర్ తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉన్నాయని ఆనందం వ్యక్తం చేస్తూ కలెక్టర్ దృష్టికి తీసుకువె ళ్ళారు. అందుకు కలెక్టర్ స్పందిస్తూ.. గ్రామసభల్లో సమస్యల పై వినతులు స్వీకరిస్తారని, ఏ సమస్యలున్నా వాటిని ప్రభు త్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించుటకు కృషి చేస్తానని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేను పారదర్శకంగా నిర్వహిస్తూ అర్హులైన లబ్ధిదారులను ఎంపిక



చేసేలా చూడాలని సర్వే టీంను ఆదేశించారు. సర్వే కొనసా గుతున్న తీరును పరిశీలించారు. గ్రామ సభలకు అని ఏర్పాట్లు చేయాలని అధి కారులకు సూచించారు.





# గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలి

- అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు అధికారులందరూ సమన్వయం తో పనిచేయాలి
- టెలి కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేసిన ఆదిలాబాద్ జిల్లా రాజర్షి షా

**ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)** నేటి నుండి ప్రారంభం కానున్న గ్రామసభలను పకడ్బందీగా షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు. సోమవారం టెలి కాన్ఫరెన్స్ ద్వారా నాలుగు పథకాల అమలుపై నాలుగురోజుల పాటు నిర్వహించనున్న గ్రామ సభలపై సంబంధిత అధికారులకు దిశా నిర్దేశం చేశారు. టెలికాన్ఫరెన్స్‌లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, సీఈఓ జితేందర్, జిల్లాలోని ప్రత్యేక అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 26న అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల (రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు) పై రేపటి నుండి ఈ నెల 21 నుండి 24 వరకు గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం ఉదయం 9.00 గంటలకు మధ్యహ్నం 2.00 గంటలకు ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని, ఎక్కడ కూడా నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. గ్రామ సభలలో ఫ్లెక్సీ లు, మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలని, అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే ఫిర్యాదులపై రిజిస్టర్ లను ఏర్పాటు చేసి, అర్జీలను స్వీకరించాలని, గ్రామ సభలలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్వహించాలని, గ్రామ సభలకు విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని, టామ్ టామ్ చేయించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాల న్నారు. ఎలాంటి అపోహలు తలెత్తకుండా ప్రజలకు స్పష్టంగా వివరించాలని, ఈ మొత్తం సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. గ్రామ సభల తీర్మాన ప్రతులను సురక్షితంగా, జాగ్రత్తగా భద్రపరచాలని సూచించారు.



## దరఖాస్తుల ఆహ్వానం

**మంచిర్యాల, జనవరి 20 (ప్రభాత సమాచారం)** జిల్లాలోని డిగ్రీ ఉత్తీర్ణులైన బీసీ, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం నాయక్, బి.సి. స్టడీ సర్కిల్-ఆదిలాబాద్ సంచాలకులు జి.ప్రవీణ్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 15వ తేదీ నుండి 4 నెలల ఉచిత శిక్షణ ప్రారంభించడం జరుగుతుందని, అభ్యర్థులకు బుక్ ఫండ్, ప్రతి నెల స్టైఫండ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థుల కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్షా 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని, అభ్యర్థుల ఎంపిక విధానం రూల్ ఆఫ్ రిజర్వేషన్, ఇంటర్మీడియట్, డిగ్రీ పరీక్షలలో వచ్చిన మార్కుల ఆధారంగా ఉంటుందని తెలిపారు. ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ నెల 20వ తేదీ నుండి ఫిబ్రవరి 9వ తేదీ వరకు ఆన్లైన్ www.tgbcstudycircle.cgg.gov.in వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన అభ్యర్థులకు ఫిబ్రవరి 12 నుండి 14వ తేదీ వరకు ధృవపత్రాల పరిశీలన ఉంటుందని తెలిపారు. వివరాలకు 08732-221280 సంప్రదించవచ్చున్నారు.

## అభివృద్ధి పనులకు రూ.75 కోట్ల మంజూరు

**సారంగాపూర్, జనవరి 20 (ప్రభాత సమాచారం)** నిర్మల్ నియోజకవర్గంలో అభివృద్ధి పనుల కోసం ఇప్పటికే రూ. 75 కోట్ల రూపాయలు మంజూరు చేసి ఆయా పనులను కూడా ప్రారంభించుకోవడం జరిగిందని ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సారంగాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసి ప్రారంభించారు.

## ఆరోగ్య పాఠశాల జిల్లా స్థాయి పోటీలు





**ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)** ఆరోగ్య పాఠశాలలో భాగంగా టాప్-3లో నిలిచిన స్టూడెంట్ చాంపియన్ విద్యార్థులకు డైట్ కాలేజ్‌లో నిర్వహిస్తున్న పరీక్షలను కలెక్టర్ రాజర్షి షా పరిశీలించారు. ఆరోగ్య పాఠశాల జిల్లా స్థాయి పోటీలు డైట్ కళాశాలలో ఉదయం 11 గంటల నుండి జరిగాయి. 18 మండలాల నుండి ముగ్గురు విద్యార్థుల చొప్పున మండల స్టూడెంట్ ఛాంపియన్స్ హాజరయ్యారు. ఇందులో నుండి జిల్లా స్థాయిలో మొదటి ముగ్గురిని ఎంపిక చేసి 26 జనవరి రోజు రిపబ్లిక్ డే కార్యక్రమాలలో భాగంగా వారికి సర్టిఫికెట్, నగదు పురస్కారం ఇవ్వనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్వయంగా పరీక్ష నిర్వహణను పరీక్షించి పలు సుచనలు చేశారు. డీఈవో ప్రణీత పర్యవేక్షణలో ఈ పోటీలను ఆరోగ్య పాఠశాల జిల్లా కన్వీనర్ డి అజయ్ కుమార్ ఆరోగ్య పాఠశాల రిసోర్స్ పర్సన్స్ బృందం నిర్వహించారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి



**ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)** గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా పాలనాధికారి రాజర్షి షా జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రిపబ్లిక్ డే వేడుకలకు సంబంధించి సమావేశం లో మాట్లాడుతూ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్టేజి ఏర్పాట్లు తో పాటు విద్యా శాఖ ద్వారా కల్చరల్ ప్రోగ్రామ్స్ నిరంతర విద్యుత్‌తో పాటు తాగునీరు, సౌండ్ ప్రూఫ్ జనరేటర్ ను అందుబాటులో ఉంచాలని అదేవిదంగా బారికేటింగ్ పటిష్టంగా చేపట్టాలని అలాగే ఎంట్రీ, ఎగ్జిట్ గేట్స్ వద్ద వచ్చే అతిథులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని పిల్లల సంస్కృతిక ప్రదర్శనలు, పోలీస్ గౌరవందనం సమయాపాలన ఉండాలని సూచించారు. అదేవిదంగా అంబులెన్సు, అగ్నిమాపాక సిబ్బంది అందుబాటులో ఉండాలని, గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మట్, ట్రెయిని కలెక్టర్ అభిగ్యాన్, డీఎస్పీ జీవన్ రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మిల్లర్లు సీఎంఆర్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలి

### నిర్మల్ అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**నిర్మల్, జనవరి 20 (ప్రభాత సమాచారం)** కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ రైస్ మిలర్లను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సీఎంఆర్ సరఫరా పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతీ ఒక్క మిల్లరు సిఎంఆర్ సరఫరాలో వేగం పెంచాలని ఆదేశించారు. సీఎంఆర్ సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత మిలర్లపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిర్ధేశిన సీఎంఆర్ లక్ష్యం, పూర్తిచేసిన సరఫరా, నిల్వ ఉన్న ధాన్యం, రోజు వారిగా తరలిస్తున్న ధాన్యపు లారీల వివరాలను మిల్లర్ల వారిగా సమీక్షించారు. రెవెన్యూ, సివిల్ సప్లయ్ అధికారులు క్షేత్ర స్థాయిలో మిల్లులను తనిఖీ చేసి సీఎంఆర్ ప్రక్రియ తీరు, మిల్లులో ధాన్యం నిల్వ, సామర్థ్యం, మిల్లులో నిల్వ ఉన్న ధాన్యం, అన్ లోడింగ్ తదితర అంశాలను పరిశీలించి రోజూవారి నివేదికలను అందజేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్ఓ కిరణ్ కుమార్, డీఎం సివిల్ సప్లయిస్ వేణుగోపాల్, రెవెన్యూ, పౌరసరఫరాల అధికారులు, మిల్లర్లు, తదితరులు పాల్గొన్నారు.



## గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి



**ఆసిఫాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)** ఈనెల 26న 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్‌దోత్రే అన్నారు. సోమ వారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్‌లు దీపక్‌తివారి, డేవిడ్, ఏఎస్పీ ప్రభాకర్ రావు, ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి గణ తంత్ర వేడుకల నిర్వహణపై జిల్లా అధికారులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో జరగనున్న వేడుకలను అధికారులు సమన్వ యంతో కృషిచేసి విజయవంతం చేయాలన్నారు. ఈ నెల24వరకు ప్రశంసాపత్రాలు సిద్ధం చేయాలన్నారు. గణతంత్ర దినోత్సవం రోజున ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని తెలిపారు. అలాగే రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకా లను ప్రారంభించనున్నందున తగుఏర్పాట్లు చేయాలని తెలిపారు. ప్రశంసాపత్రాలు, శకటాల ప్రదర్శన, ఆయాశాఖలకు సంబంధించిన స్టాళ్ల ఏర్పాటు, దేశభక్తి గీతాలాపన, సాంస్కృతిక కార్యక్రమాలు ఇతర అన్ని కార్యక్రమాల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. అదనపుకలెక్టర్ వేడుకల ఏర్పాట్లను పర్యవేక్షించాలని తెలిపారు.

# సంక్షేమ పథకాల అర్హుల గుర్తింపు పకడ్బందీగా చేయాలి





- గ్రామ సభలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలి
- అర్హులైన ప్రతీ లబ్ధిదారులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యం..
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న సంక్షేమ పథకాలను అర్హులకు అందేలా గ్రామ సభలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి సంబంధిత అధికారులతో ఆమె నూతన పథకాల లబ్ధిదారుల గుర్తింపునకు రేపటి నుండి ఈనెల 24 వరకు గ్రామ సభల నిర్వహణపై సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల వంటి కీలకమైన సంక్షేమ పథకాల అమలుకు రేపటి నుండి ఈనెల 24 వరకు నిర్వహించే గ్రామ సభలను షెడ్యూల్ వారీగా ఖచ్చితంగా సమయపాలన పాటిస్తూ నిర్వహించాలని సూచించారు. నిర్లక్ష్యాని తావు లేకుండా అధికారులందరూ అత్యంత జాగ్రత్తగా ఈ ప్రక్రియను సజావుగా నిర్వహించాలని పేర్కొన్నారు. ప్రతి ప్రత్యేక అధికారి తమకు కేటాయించిన గ్రామపంచాయతీలో గ్రామ సభ నిర్వహించాలని, అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులో అర్హుల జాబితాను ప్రచురించాలని, గ్రామ సభల్లో వచ్చే అర్జీలను స్వీకరించాలని సూచించారు. గ్రామ సభలకు విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని ఆదేశించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలలో లబ్దిదారుల జాబితాను గ్రామ సభల్లో చదివి వినిపించాలని, అభ్యంతరాలుంటే దరఖాస్తులు స్వీకరించాలన్నారు. గ్రామ, వార్డు సభలు, సంక్షేమ పథకాల రోజు వారీ ప్రక్రియను మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈవో గోవింద్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, డిపిఓ శ్రీనివాస్, డిఎస్ఓ కిరణ్ కుమార్, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## జిన్నింగ్ మిల్‌లో అగ్నిప్రమాదం

**మంచిర్యాల, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పెద్దపేట పంచాయతీ పరిధి మెత్తం గ్రామ శివారులో గుర్తుతెలియని వ్యక్తులు పత్తికి నిప్పుపెట్టడంతో దగ్ధమైంది. వివరాలు ఇలా ఉన్నాయి.. గ్రామ శివారులో రైతు గుర్ల పోశన్న తన పత్తి చేను వద్ద సుమారు 50 క్వింటాళ్ల పంట నిల్వ చేశాడు. గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం ఉదయం పత్తికి నిప్పుపెట్టారు. చుట్టుపక్కల రైతులు గమనించి బాధిత రైతుకు సమాచారం అందించారు. గ్రామస్తులు, రైతులు నీటితో మంటలార్పివేశారు. ఈ ప్రమాదంలో సుమారు 5 క్వింటాళ్ల పత్తి దగ్ధమైంది. విషయం తెలుసుకున్న రెవెన్యూ అధికారులు ఘటన స్థలాన్ని పరిశీలించారు. తనకు నష్టపరిహారం అందించాలని బాధిత రైతు వారిని వేడుకున్నారు.

## సర్వేను పకడ్బందీగా నిర్వహించాలి



**బెజ్జూర్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ శ్రద్ధా శుక్ల ఆకస్మిక సోమవారం తనిఖీ చేశారు. కార్యాలయంలోని పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు భరోసా పై పకడ్బందీగా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని రైతుల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించాలని తహశీల్దార్ భూమేశ్వర్కు సూచించారు. ఆమె వెంట కార్యాలయ సిబ్బంది, అధికారులు ఉన్నారు.

## టీవీఎఎస్ రిలే నిరాహార దీక్షలు




**ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ కార్యాలయ గవర్నర్‌లో టీవీఎఎస్ జేఏసీ ఆధ్వర్యంలో విద్యుతు సంస్థలో ఆర్టిజన్స్‌ను వెంటనే కన్వర్షన్ చేయాలని రిలే నిరాహార దీక్షలను సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు రాథోడ్ సంజయ్ నాయక్ మాట్లాడుతూ.. విద్యా అర్హతల ఆధారంగా కన్వర్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్స్ సమస్యలను పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించాలన్నారు.

## నిర్మల్ న్యాయవాదికి మెడియషన్ ట్రైనింగ్ ధృవీకరణ పత్రం అందజేత

**నిర్మల్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

మెడియషన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ జ్యుడీషియరీ అకాడమీ హైదరాబాద్ ద్వారా పూర్తి చేసుకున్నందుకు ప్రముఖ న్యాయవాది లింగయ్యకు సోమవారం జిల్లా న్యాయమూర్తి కర్ణకుమార్ ధ్రువీకరణ పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లింగయ్య మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేశారు.



## ఇందిరమ్మ ఇళ్లకు పేదవారినే గుర్తించండి

### ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు, ఎమ్మెల్సీ దండె విఠల్



**సిర్పూర్ (టి), జనవరి 20 (ప్రభాత సమాచారం)**

నిష్పాక్షికంగా పేదవారినే ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుడిగా గుర్తించేలా కృషి చేయా లని ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు అన్నారు. సోమవారం సిర్పూర్(టి), కౌటాలమండల కేంద్రాల్లో ఇందిరమ్మగృహ నమునా నిర్మాణానికి ఎమ్మెల్సీ దండె విఠల్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్నివర్గాల్లో నిజమైన పేదవారిని గుర్తించాలని ఆదేశించారు. రైతుభరోసా, రేషన్‌కార్డు, ఆత్మీయ భరోసా పథకాల అమలులో ప్రజల్లో ఇంకా అపోహలు ఉన్నాయని వాటిని నివృత్తి చేయా లని అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డు లకు ఎంతోమంది దరఖాస్తు చేసుకున్నారని కానీ మంజూరైంది మండలానికి 800లేనని అన్నారు. ఇంకా ఎంతోమంది అర్హులు ఉన్నారని వారిని కూడా అధికారులు గుర్తించాలన్నారు. ఎమ్మెల్సీ దండె విఠల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ పథకాలను ఒక్కొక్కటి ప్రజలకు లబ్ధి చేకూరేలా కృషి చేస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, ఆత్మీయభరోసా పథకాలు నిరంతరం కొనసా గుతాయని రాని వారు ఎలాంటి ఆందోళన చెందా ల్సిన అవసరం లేదన్నారు. గ్రామసభల్లో దరఖాస్తు చేసుకుంటే వారికి కూడా అవకాశం ఉంటుందన్నారు. కార్యక్ర మంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ, డీఈ వేణుగోపాల్, జేఈ సజియోద్దీన్, ఏవో గిరీష్ కుమార్, కౌటాలలో మార్కెట్ కమిటీ చైర్మన్ దేవయ్య, విశ్వనాథ్, నానయ్య పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మిక సంఘం ఎన్నిక

**ఇంద్రవెల్లి, జనవరి 20 (ప్రభాత సమాచారం)**



మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల పారిశుద్ధ్య కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ జగదీష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడుగా సిఎచ్ సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా ఏం.సంజీవ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ...ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో తాంసీ మండల అధ్యక్షుడు దర్శనాల ప్రతాప్, సభ్యులు నరహరి, దేవురావు, లక్ష్మి, హనుమంతరావు, తారచందు, సులోచన, కమలబాయి తదితరులు పాల్గొన్నారు.



## పట్టుబడ్డ గంజాయి దహనం

**ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

గంజాయి డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో పట్టుబడ్డ గంజాయిని సోమవారం దహనం చేశారు. ఆదిలాబాద్ జిల్లాలో నమోదైన 26 కేసుల్లో పట్టుబడ్డ 78 కిలోల 295 గ్రాముల గంజాయిను దహనం చేశారు. నిజా మాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి వద్ద గల శ్రీ మెడికేర్ సర్వీసెస్ సెంటర్ వద్ద గంజాయిని గద్ధం చేశారు. కమిటీ సభ్యులు డిసిఆర్బి డిఎస్పి సిహెచ్ నాగేందర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ కే. పాండేరావు, డిసిఆర్బి ఎస్ఐ హకీమ్, సిబ్బంది తదితరులున్నారు.

## మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికుల ధర్నా

**ఆసిఫాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపాలిటీ కార్మికులు మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి దుర్గం దిన్ కార్ మాట్లాడారు. మున్సిపల్ కార్మికులకు జీవో 60 ప్రకారం వేతనాలు చెల్లించడంతో పాటు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. రెగ్యులర్ కార్మికుల తరహాలో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.





## గ్రామసభల్లో అర్హులను గుర్తించాలి

**కుంటాల, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పథకాల అమలు కోసం మండలంలోని ఆయా గ్రామాల్లో ఈనెల 21 నుంచి 24 వరకు నిర్వహించనున్న గ్రామసభల్లో అర్హులను గుర్తించాలని డీపీవో శ్రీనివాస్ అన్నారు. సోమవారం స్థానిక రైతు వేదికలో గ్రామసభ సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల్లో లబ్ధిదారులను ఎంపిక చేసి సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ ఖాన్, ఎంపీడీవో లింబాద్రి, డీటీ నరేష్ గౌడ్, ఎంపీవో రహీంఖాన్, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి



**నిర్మల్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరేలా పనిచేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు అంజికుమార్ రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ అన్ని వర్గాలకు సమాన హక్కులు కల్పించారన్నారు. రు. రాజకీయంగా, సామాజికంగా అభివృద్ధి సాధించేందుకు నరేంద్ర మోదీ ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కన్వీనర్ అయ్యన్న గారి భూమయ్య, రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్, సంవిధాన్ అభియాన్ కార్యక్రమ జిల్లా కన్వీనర్ సామ రాజేశ్వర్రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మల్లికార్జున్రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి మెడిసమ్మె రాజు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ చిహ్నాలపై ప్రదర్శన

**తాండూర్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

మండలంలోని మాదారం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయుడు వి ద్యాసాగర్ సోమవారం రాష్ట్ర చిహ్నాలపై న్యూఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఆజాది అమృత్ మహెూత్సవ్‌లో భాగంగా ఎన్ఎస్ఈపీ 2020 ఇన్ సర్వీస్ ట్రైనింగ్కు దేశంలోని తొమ్మిది రాష్ట్రాల నుంచి 116 మంది ఉపాధ్యాయులు హాజరయ్యారు. సెంటర్ ఫర్ కల్చరల్ రిసోర్స్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో 20 రోజులపాటు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ శిబిరానికి రాష్ట్రం నుంచి 10మంది ఉ పాధ్యాయులు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వీరిలో ఒకరైన విద్యాసాగర్ తెలంగాణ చిహ్నాలు, అమరవీరుల స్మారక స్తూపం, తెలంగాణ తల్లి విగ్రహం, దేవాలయాలపై ప్రదర్శన ఇచ్చి ఆకట్టుకున్నారు.




# జిల్లా ప్రజల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

**కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**

**ఆసిఫాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రజలఆరోగ్యానికి ప్రత్యేకచర్యలు తీసుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం జిల్లాలోని ఆసిఫాబాద్ మండలం బూర్గుడ గ్రామపంచాయతీ పరిధిలోని గొల్లగూడ గ్రామంలో ప్రతిమ ఫౌండేషన్, నాబార్డు, జిల్లా గ్రామీణాభి వృద్ధి సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా వైద్య శిబిరానికి నాబార్డుఅధికారి కౌశిక్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారాం, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి సీతారాంనాయక్‌తో కలిసి హాజయ్యారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ జిల్లాలో ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా మెరుగైన వైద్యసేవలు అందిస్తామన్నారు. మెగా వైద్యశిబిరంలో రక్తపోటు, మదుమేహం, ఇతర దీర్ఘ కాలిక వ్యాధులకు సంబంధించి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి శస్త్రచికిత్సలు, మందులు అందిస్తా మని తెలిపారు. నాబార్డు ద్వారా ఆసిఫాబాద్ మండల కేంద్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ అంశంపై గిరిజన అభ్య ర్థులకు ప్రత్యేక శిక్షణ అందిస్తామన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు స్థానికంగా ఉపాధి కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ అధికారులు, ప్రతిమ ఫౌండేషన్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

**ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని మహాలక్ష్మి వాడకాలనీలో సోమవారం షార్ట్ సర్క్యూట్తో ఇల్లు దగ్ధమైంది. యజమాని కవిత పని నిమిత్తం బయటకు వెళ్లింది. ఆ సమయంలో షార్ట్ సర్క్యూట్తో మంటలు చెలరేగాయి. గమనించిన స్థానికులు అగ్నిమాపక సిబ్బందికి సమాచారమందించారు. అక్కడికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికే ఇంట్లో ఎలక్ట్రానిక్ వస్తువులతోపాటు నిత్యావసర సరు కులు కాలిబూడిదయ్యాయి. ప్రమాద సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణనష్టం జరుగలేదు. అక్కడికి చేరుకున్న బాధితురాలు కాలిపోయిన వస్తువులను చూస్తు రోధించింది. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని బాధితురాలు వేడుకుంటోంది.

## కార్పొరేట్ స్థాయిలో విద్యా వైద్యానికి కృషి చేస్తా

**మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు**



**మంచిర్యాల, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

కార్పొరేట్ స్థాయిలో విద్యా వైద్యాన్ని అందించేలా కృషి చేస్తానని మంచిర్యాల జిల్లా ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని గంగా రోడ్ గోదారి వద్ద నిర్మించే వైకుంఠ దామం నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడారు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. 4 కోట్ల వ్యయంతో నిర్మించే వైకుంఠ ధమం ప్రజల కు సౌకర్యంగా ఉండబోతుందన్నారు. శివరాత్రి కి ప్రారంభానికి సిద్ధంగా ఉంటుందన్నారు. గోదావరి ఒడ్డున తీసిన మట్టి స్మశాన వాటికకు వినియోగించామని మాజీ ఎమ్మెల్యే మాపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. మట్టిని అమ్ముకోలేదని అన్నారు. జాతీయ స్థాయిలోనే ఒకటి రెండు చోట్ల మినహా ఇలాంటి స్మశాన వాటిక ఎక్కడ లేదన్నారు. నాలుగు ఎకరాల విశాల విస్తీర్ణంలో రూ. ఐదు కోట్ల వ్యయంతో నిర్మాణం జరుగుతుందన్నారు. సోలార్ విద్యుత్, 12 రోజుల పాటు వైకుంఠధామం లోనే ఉంటూ కర్మకాండ కార్యక్రమాలను నిర్వహించే విధంగా ప్రత్యేక గదులను నిర్మిస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యం అందించేందుకు ముందుకు వెళ్తున్నానని పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలో ఐబీ చౌరస్తాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయన్నారు. జాతీయస్థాయిలో ఫిష్ పాండ్ మంజూరుకు టెండర్ల ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. సింగరేణి విశ్రాంత కార్మికులకు తెల్ల రేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు. దరఖాస్తులు పరిశీలించిన తర్వాత సింగరేణిలో ఉద్యోగ విరమణ పొందిన కార్మికులకు రేషన్ కార్డులు అందజేస్తామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మంచిర్యాల జిల్లాను అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. జిల్లా కేంద్రంలో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వచ్చే నెల 9,10 తేదీల్లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మంచిర్యాల జిల్లాకు రానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మేకలను కట్టేయవద్దన్నందుకు గొడ్డలితో దాడి



**రెబ్బెన, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

దారిలో మేకలను కట్టేయవద్దన్నందుకు ఒకరిపై గొడ్డలితో దాడికి పాల్పడ్డాడు. మండలంలోని కొండపల్లిలో ఈ ఘటన చేసుకుంది. ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన సునార్క ర్ శంకర్ ఇంటి వెనకాల చునార్కర్ తుకారాం ఇల్లు ఉంది. శంకర్ ఇంటి పక్కనుంచి దారిలో వెళ్లాలి. గ త కొంతకాలంగా ఆ దారిలో తుకారాం..మేకలను కట్టేస్తున్నాడు. గత 20 రోజుల క్రితం శంకర్ తన ఇంటికి కొత్త రంగులు వేశాడు. అక్కడ మేకలు కట్టేయడంతో గోడలపై బురదపడుతుంది. ఈ విషయమై ఆదివారం సాయంత్రం మేకలు ఇంటికి వచ్చే సమయంలో వాటిని ఇంట్లో కట్టేసుకోవాలని శంకర్ కోరగా, తుకారం ఆగ్రహించాడు. దుర్భాషలాడుతూ గొడ్డలితో శంకర్పై దాడి చేశాడు. తీవ్రగాయాలైన అతన్ని కుటుంబీకులు ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుడి భార్య కమల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి సోమవారం విచారణ చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. ఘటన స్థలానికి వెళ్లి దాడికి గల కారణాలను ప్రత్యక్ష.. సాక్షులను అడిగి తెలుసుకున్నారు.

## బ్రిడ్జి ఏర్పాటుతో రవాణా సౌకర్యం మెరుగు

**ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**సారంగాపూర్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడతాయని ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని జామ్ నుండి బీరవెల్లి రోడ్డు గొడిసెర వద్ద రూ.1. 85 కోట్ల నిధులతో స్వర్ణ వాగు పై నూతన బ్రిడ్జి నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే రైతులతోపాటు సారంగాపూర్ మండల వివిధ గ్రామాల ప్రజలుకు దూరబారం తగ్గి ప్రక్కనే ఉన్న దిలవార్ పూర్ మండలానికి వెళ్లేందుకు సౌకర్యంగా ఉంటుందని అన్నారు. బ్రిడ్జిని త్వరగా పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్ కు సూచించారు. నియోజకవర్గంలో 850 కోట్ల అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. తనను ఆశీర్వదించిన ప్రజల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నన్నారునియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి తండాకు సైతం మౌలిక సౌకర్యాలు కల్పనకు కృషి చేశానని వెల్లడించారు.అనంతరం ఆలూరు, బోరిగాం, మలక్ చించోలి, కంకెట, వైకుంటాపూర్, తాంద్ర(జి) గ్రామాల్లో సీసీ రోడ్డు,డ్రెయినేజీ వివిధ అభివృద్ధి పనులకు కొబ్బరికాయలు కొట్టిపనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మేడి సెమ్మ రాజు, వడ్డే రాజేందర్ రెడ్డి, రామ్ శంకర్ రెడ్డి,చెన్న రాజేశ్వర్, నర్సయ్య,కె.రాజేశ్వర్ రెడ్డి, కరుణాసాగర్ రెడ్డి, రాజారెడ్డి, బడి పోతన్న, నరేష్, ఎల్లయ్య, మధు, రాంరెడ్డి, చిన్నయ్య, భోజన్న, అధికారులు పాల్గొన్నారు.

## పశుమిత్రలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

**ఆసిఫాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

రాష్ట్రవ్యాప్తంగా 2017 నుంచి పనిచేస్తున్న పశుమిత్రలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని పశుమిత్రల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కృష్ణమాచారి డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పశుమిత్రలకు ప్రభుత్వం వేతనం నిర్ణయించకపోవడం దారుణమన్నారు. కనీస వేతనం రూ.26వేలుగా చెల్లించాలని, గుర్తింపుకార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలన్నారు. ఏడాదికి రెండు జతల యూనిఫాంలు, మెడికల్ కిట్లు, సరిపడా మందులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. నాయకులు వనిత, శ్రీలత, పుష్ప, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



### క్షతగాత్రులకు మెరుగైన

# వైద్యం అందించాలి

## మాజీ ఎంపీ సోయం బాపు రావు

**ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

నార్నూరు మండలంలో ఆదివారం జరిగిన ప్రమాదంలో గాయపడి రిమ్స్‌లో చికిత్స పొందుతున్న గుడిహత్నూర్ మండలం సూర్యగూడా గ్రామం క్షతగాత్రులను మాజీ ఎంపీ సోయం బాపు రావు పరామర్శించారు. సోమవారం రిమ్స్ ఆసుపత్రికి వచ్చిన ఆయన రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్‌తో కలిసి వార్డుల్లోని బాధితులను కలిశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు మాజీ ఎంపీ సూచించారు. మాజీ ఎంపీతో పాటు రిమ్స్ ఆసుపత్రి వైద్యుల బృందం, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్య నిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్, జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం చైర్మన్ సేద్మకి ఆనంద్ రావ్, యువజన కాంగ్రెస్ మాజీ పార్లమెంట్ అధ్యక్షులు వెంకటేష్, జిల్లా ఆదివాసీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అర్క శేష రావ్, జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం వైపు చైర్మన్ మర్సకోల అశోక్ ఉన్నారు.

# బాధిత కుటుంబాలను ఆదుకోవాలి

## మాజీ మంత్రి జోగు రామన్న



**ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

నార్నూర్ మండలంలో ఐచర్ వాహనం బోల్తా పడి జరిగిన ప్రమాదంలో గాయాలపాలైన ఆదివాసి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి జోగు రామన్న విజ్ఞప్తి చేశారు. మంత్రి సీతక్క ఆ దిశగా దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. రిమ్స్ ఆస్పత్రిలో క్షతగాత్రులనుజోగు రామన్న పరమార్శించారు. అధైర్యపడవద్దని, దేవుడి దయవల్ల స్వల్ప గాయాలతో బయటపడ్డామని తెలిపారు. పరామర్శించిన వారిలో యూనిస్ అక్బాని, ఇజ్జగిరి నారాయణ, పరమేశ్వర్ తదితరులున్నారు.

# నేటి నుంచి వార్డు సభలు

**ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

నాలుగు సంక్షేమ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక కోసం నేటి నుంచి ఆదిలాబాద్‌లో వార్డుసభలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ సీవీఎన్. రాజు ప్రకటనలో తెలిపారు. రవీంద్రనగర్ కాలనీలో మంగళవారం ఉదయం 9గంటలకు నిర్వహించనున్న వార్డు సభకు కలెక్టర్ రాజర్షి షా, ఎంపీ గొడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరవుతారని పేర్కొన్నారు. అలాగే 21న 13 వార్డులు, 22న 17 వార్డులు, 23న 19 వార్డుల్లో లబ్ధిదారుల ఎంపిక సభలు ఉంటాయని తెలిపారు. ఆయా కాలనీల్లో నిర్వహించనున్న సభలకు అర్హులైనవారు హాజరై ప్రభుత్వ పథకాల లబ్ధి పొందాలని సూచించారు.

### రైతు ఆత్మహత్యల అధ్యయన

# కమిటీ సభ్యుడిగా జోగు రామన్న

**ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

రైతు ఆత్మహత్యలపై మాజీ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన అధ్యయన కమిటీలో మాజీ మంత్రి జోగు రామన్నకు చోటు కల్పించారు. మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు తొమ్మిది మందితో నియమించిన కమిటీలో రామన్న సభ్యుడిగా ఉండనున్నారు. ఈ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా వారం పాటు పర్యటించి పెరుగుతున్న రైతు ఆత్మహత్యలు, దుర్భర వ్యవసాయరంగ పరిస్థితులపై అధ్యయనం చేసి మాజీ సీఎం కేసీఆర్కు నివేదిక అందించనుంది.

# ఏజెన్సీ డీఎస్సీ ప్రకటించాలి



**ఉట్నూర్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

షెడ్యూల్ ప్రాంతంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏజెన్సీ డీఎస్సీని ప్రకటించి ఆదివాసీలతో భర్తీ చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నైతం బాలు డిమాండ్ చేశారు. సోమవారం ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయం ఎదుట నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ఐటీడీఏల పరిధిలో జీవో నంబర్ 3తో పాటు గిరిజన సంక్షేమ శాఖ జీవో నంబర్ 29 లతో కలిపి ఆదివాసీలకు వంద శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించేలా ప్రత్యేక చట్టం తీసుకురావాలన్నారు. ఏజెన్సీ ఏరియాలో ఎన్టీఆర్ 1/59, 1/70, ఆర్వోఎస్ఆర్, పెసా చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. పోడు రైతులకు పట్టాలివ్వాలన్నారు. రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.



# ఆర్టిజన్ కార్మికులకు కన్వర్షన్ అమలు చేయాలి

**నిర్మల్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్ కార్మికులను రెగ్యులర్ పోస్టులోకి కన్వర్షన్ చేయాలని కోరుతూ విద్యుత్ శాఖ కార్యాలయంలో సోమవారం టీవీఏసీ జేఏసీ ఆధ్వర్యంలో కార్మికులు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విద్యుత్ సంస్థలో 18 ఏళ్లకు పైబడి విధులు నిర్వర్తిస్తున్న కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేస్తామని ఉద్యమ సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చి విస్మరించారన్నారు. కొంతమంది నిరుద్యోగులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా 2018 సెప్టెంబర్ 18న 12(3)పారిశ్రామిక వివాదాల 1947 చట్టం ప్రకారం పర్మినెంట్ చేసుకునే వెసులు బాటు కల్పి స్తూ తీర్పు వెలువరించిందన్నారు. ఐదుగురు చేయాల్సిన పనిని ఇద్దరితో చేయిస్తున్నారని వాపోయారు. స్టాండింగ్ ఆర్డర్ సర్వీస్ రూల్స్ ప్రకారం 8 గంటల షిఫ్ట్ డ్యూటీ, వారాంతపు సెలవు, ఓవర్ టైం వేతనం ఇవ్వాలని ఉన్నప్పటికీ ఇవ్వడంలేదన్నారు. దీక్షలో మధు, కృష్ణ, వసీం, అశ్వక్, శ్రీనివాస్, పోశెట్టి, మధు పాల్గొన్నారు.

### శ్రమదోపిడీని

# ఉపసంహరించుకోవాలి

## బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య




**మంచిర్యాల, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

సింగరేణి కార్మికుల వేతన శ్రమదోపిడీని యాజమాన్యం వెంటనే ఉపసంహరించుకోవాలని సింగేరణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బీఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య డిమాండ్ చేశారు. నస్పూర్ కాలనీలోని బీఎంఎస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన శ్రీరాంపూర్ ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. శ్రీరాంపూర్ ఏరియాలోని ఉపరితల గనుల్లో జనరల్ మక్దూర్ ఖాళీల భర్తీకి యాజమాన్యం సర్క్యులర్ జారీ చేసిందన్నారు. దీనిప్రకారం కార్మికులకు వేజ్ ప్రొటెక్షన్ కల్పించాల్సిన యాజమాన్యం కార్మికుల మూల వేతనం నుంచి రూ. 10 వేల నుంచి రూ.15 వేలు మినహాయించుకుని వారిని ఆర్థిక దోపిడీకి గురిచేస్తోందన్నారు. అనంతరం పలువురు కార్మికులు తమ సమస్యల పరిష్కరించాలని కోరుతూ సత్తయ్యకు మెమోరాండం సమర్పించారు. కార్యక్రమంలో ఏరియా కార్యదర్శి రాజేందర్, శ్రీకాంత్, శంకర్, కిశోర్, రవీందర్, సత్యనారాయణ, రామస్వామి, రాజయ్య, శ్రీనివాస్, వేణు పాల్గొన్నారు.

# ఆర్జీయూకేటీ బలోపేతానికి చర్యలు

## ఇన్‌చార్జీ వీసీ ప్రొఫెసర్ గోవర్ధన్

**బాసర, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

ఆర్జీయూకేటీ బలోపేతానికి పటిష్టమైన చర్యలు తీసుకోవాలని బాసర ట్రిపుల్టీ ఇన్చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ గోవర్ధన్ అన్నారు. సోమవారం బాసర పరిపాలన భవనంలో గల కాన్ఫరెన్స్ హాల్లో ఓఎస్ఓ మురళీదర్శన్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ రణధీర్ సాగి, వివిధ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెండో సెమిస్టర్ ప్రారంభమవుతున్న సందర్భంలో తీసుకోవాల్సిన చర్యలు, నిర్వర్తించాల్సిన విధులు, అకాడమిక్స్, సంబంధిత అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ, ఇంటెన్షిప్, లైబ్రరీ బలోపేతం, పీయూసీ విద్యార్థులకు కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు, ఇంజనీరింగ్ విద్యార్థులకు గేట్ తరగతుల నిర్వహణ, టెక్ఫాస్ట్, కల్చర ల్ఫెస్ట్, స్పోర్ట్స్ డే, తదితర కార్యక్రమాలను మార్చిలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతీ విభాగం నుంచి బడ్జెట్ ప్రపోజల్ను అందించాలని సూచించారు.

# రేషన్ షాపులు ఏర్పాటు చేయాలి

## బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



**కాగజ్‌నగర్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

మారుమూల గిరిజన గ్రామాల్లో రేషన్ షాపులు ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ నేతప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. మండలంలోని ఉట్పల్లి, రేగులగూడ గ్రామాల్లో సోమవారం పర్యటించారు. ప్రభుత్వం అర్హులైన వారందరికీ రేషన్కార్డులు ఇస్తామని చెబుతున్నా.. ఇప్పటికీ ఆదివాసీ ప్రాంతాల్లో షాపులు లేవన్నారు. కిలోమీటర్ల దూరం కాలినడకన వెళ్లి సరుకులు తెచ్చుకునే పరిస్థితి కొనసాగుతుందని పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు లేక పిల్లలకు పౌష్టికాహారం అందడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి రేషన్, అంగన్వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజ్కుమార్, రాంప్రసాద్, వాసు, కిశోర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి స్థలాల్లో పట్టాల ఘనత బీఆర్ఎస్‌దే

## మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు

**మంచిర్యాల, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

సింగరేణి స్థలాల్లో నివాసాలు ఏర్పాటు చే సుకున్న వారికి ఇళ్ల స్థలాల పట్టాలు ఇప్పించిన ఘనత తమ బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని మాజీ ఎమ్మె ల్యే దివాకర్ రావు తెలిపారు. సోమవారం ఆయన శ్రీరాంపూర్ ఏరియాలోని అరుణక్క నగర్ పర్యటించారు. ఆయన మాట్లాడుతూ అప్పటి సీఎం కేసీఆర్ చొరవతో శ్రీరాంపూర్ ఏరియాలో సుమారు 2800 మందికి పట్టాలు ఇప్పించామని అన్నారు. దాదాపు 1000 దరఖాస్తులు పెండింగ్ లో, అందరికీ 'ఉన్నాయని, పట్టాలు ఇప్పిస్తామన్న హామీని నిలబెట్టుకోవడంలో కాంగ్రెస్ విఫలమైందని అన్నారు. రాష్ట్ర నాయకులు నడిపల్లి విజిత్ రావు, పట్టణ అధ్యక్షుడు అక్కూరి సుబ్బయ్య, కౌన్సిలర్ వంగ తిరుపతి, నాయకులు మేరుగు పవన్ కుమార్, ఎం. వెంకటేశ్, రాజేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# సూర్యగూడలో విషాద ఛాయలు

- మాలేపూర్ ఘాట్ ప్రమాదంలో గాయపడ్డ వారిలో చికిత్స పొందుతూ ఇద్దరి మృతి
- రిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు
- బాధితులకు పరామర్శల వెల్లువ..
- ఆస్పత్రిని సందర్శించి గాయపడ్డ వారిని పరామర్శించిన జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు..











(ప్రభాత సమాచారం, ప్రతినిధి)

జంగుబాయి దైవ దర్శనానికి వెళ్లిన గుడిహత్నూర్ మండలం సూర్యగూడ గ్రామానికి చెందిన ఆదివాసీలు నార్నూర్ మండలం మాలేపూర్ ఘాట్ లో వారు ప్రయాణిస్తున్న ఐచర్ వ్యాన్ బోల్తాపడిన ఘటనలో గాయపడ్డ క్షతగాత్రుల్లో చికిత్స పొందుతు ఇద్దరు మరణించారు. చికిత్స పొందుతున్న వారిలో కుమ్రమల్కు ఆదివారం రాత్రి మృతి చెందగా, సోమవారం వేకువజామున తొడసం నాగుబాయి అనే మహిళ మృతి చెందింది. దీంతో సూర్యగూడలో విషాదం నెలకొంది. మృతుల మృత దేహాలకు సోమవారం అంత్య క్రియలు నిర్వహించారు. దైవ దర్శనానికి వెళ్తూ ప్రమాదంలో ఇద్దరు అసువులు బాయటం, అనేక మంది గాయపడడం గ్రామస్థులను కలిచివేసింది.ఇదిలా ఉండగా రిమ్స్ లో చికిత్స పొందుతున్న వారిని జిల్లా కలెక్టర్ రాజర్షి షా,బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్,మాజీ ఎంపీ సోయం బాపు రావు, మాజీ మంత్రి జోగు రామన్న తో పాటు ఆదివాసి సంఘాల నాయకులు సోమవారం ఆస్పత్రిని సందర్శించి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ప్రమాదం బాదితులను పరామర్శించిన మాజీ ఎంపీ సోయం బాపురావు ప్రమాదంలో గాయపడి రిమ్స్ లో చికిత్స పొందుతున్న గుడిహత్నూర్ మండలం సూర్య గూడా గ్రామం క్షతగాత్రులను మాజీ ఎంపీ సోయం బాపు రావు పరామర్శించారు. సోమవారం రిమ్స్ ఆసుపత్రికి వచ్చిన ఆయన రిమ్స్ డైరెక్టర్ జై సింగ్ రాథోడ్ తో కలిసి వార్డుల్లోని బాధితులను కలిశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు మాజీ ఎంపీ సూచించారు. ఆదివాసులు పుష్య మాసం సందర్భంగా జంగు బాయి దర్శనానికి వెళ్తున్న క్రమంలో ఈ ప్రమాదం చోటు చేసుకోవడం బాధ కరమని సోయం బాపురావు అన్నారు. మాజీ ఎంపీ వెంట రిమ్స్ ఆసుపత్రి వైద్యుల బృందం, జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షుడు భూపెల్లి శ్రీధర్, జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం చైర్మన్ సేద్మకి ఆనంద్ రావ్, యువజన కాంగ్రెస్ మాజీ పార్లమెంట్ అధ్యక్షులు ఆత్రం వెంకటేష్, జిల్లా ఆదివాసీ విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ అర్క శేష రావ్, జిల్లా కాంగ్రెస్ ఆదివాసీ విభాగం వైపు చైర్మన్ మర్సకోల అశోక్ తదితరులున్నారు.

**వారంతా తమ ఇలవేల్పు జంగుబాయి పుణ్యక్షేత్రంలో మొక్కు తీర్చుకుందామని సంతోషంగా బయల్దేరారు. ఐచర్‌లో ప్రయాణిస్తూ ముచ్చట్లలో నిమగ్నమయ్యారు. మరికాసేపట్లో ఆలయానికి చేరుకునే వారే. ఈ క్రమంలో ఒక్కసారిగా పెద్ద శబ్దం. తేరుకునే లోపే వాహనం బోల్తా పడింది. ఏం జరిగిందో తెలియని పరిస్థితి. అందులో ఉన్నవారు ఒకరిపై ఒకరు పడ్డారు. మరికొంత మంది కింద పడిపోయారు. తీవ్ర గాయాల పాలవడంతో ఆర్థనాదాలు, హాహాకారాలతో ఆ ప్రాంతం దద్దరిల్లింది. చాలా మంది కదిలే పరిస్థితి కూడా లేక పోవడంతో ఉన్నచోటే రోధించారు. స్థానికులు గమనించి పోలీసులు, అంబులెన్స్‌కు సమాచారం అందించారు. క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించారు. ఇందులో చికిత్స పొందుతున్న వారిలో కుమ్ర మాల్కు ఆదివారం రాత్రి మృతి చెందగా, సోమవారం వేకువజామున తొడసం నాగుబాయి అనే మహిళ మృతి చెందింది. దీంతో సూర్యగూడ లో విషాదం నెలకొంది. ఇలా మొక్కు తీర్చకుండానే తిరుగు పయనమవ్వాల్సిన పరిస్థితి. ఐచర్ వాహనం బోల్తా పడ్డ విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు ఫోన్ ద్వారా ఉట్నూర్ ఆస్పత్రి వైద్యులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. పరిస్థితి విషమంగా ఉన్నవారిని రిమ్స్, హైదరాబాద్ ఆస్పత్రులకు తరలించాలని ఆదేశించారు. బాధితులకు భోజన వసతి ఏర్పాటు చేశారు.**

## ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఔదార్యం

- జంగుబాయి దారిలో ప్రమాదం విషయం తెలిసిన వెంటనే స్పందన
- మెరుగైన వైద్యం అందించాలని అప్రమత్తం చేసిన ఎమ్మెల్యే
- గాయపడ్డ వారికి చికిత్స చేసి స్వగ్రామాలకు తరలింపు..
- క్షతగాత్రులకు అండగా నిలువాలని కాంగ్రెస్ శ్రేణులకు ఆదేశం
- భోజనాలు, గ్రామాలకు వెళ్లేందుకు వాహనాలు సమకూర్చిన ఎమ్మెల్యే

ఉట్నూర్, జనవరి 20 (ప్రభాత సమాచారం)

జంగుబాయి ఉత్సవాల్లో పాల్గొనేందుకు గుడిహత్నూర్ మండలం సూర్యగూడ నుంచి ఐచర్ వాహనంలో వెళ్లిన భక్తులు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో 47 మంది గాయపడ్డారు. వారిని ఉట్నూర్ ఆస్పత్రికి తరలించారు. వారిలో ఏడుగురిని ప్రాథమిక చికిత్స చేసి ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించారు. మిగిలిన వారికి ఉట్నూర్ ఆస్పత్రిలోనే ప్రాథమిక చికిత్స చేసారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వెంటనే స్పందించారు. డాక్టర్లను అప్రమత్తం చేసారు. ఉట్నూర్, ఆదిలాబాద్ ఆస్పత్రుల డాక్టర్లను అప్రమత్తం చేసారు. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. క్షతగాత్రులకు సహాయం అందించాలని కాంగ్రెస్ శ్రేణులను ఆదేశించారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఉట్నూర్ ఆస్పత్రికి వెళ్ళి క్షతగాత్రులకు సహాయ సౌకర్యాలు అందించారు. క్షతగాత్రులకు భోజనాలు పెట్టారు. వారిని స్వంత స్థలాలకు పంపించేందుకు ఎమ్మెల్యే వాహనాలను ఏర్పాటు చేసారు. సురక్షితంగా క్షతగాత్రులంతా స్వగ్రామాలకు చేరుకొన్నారు. ఆపదలో ఉన్న తమను ఎమ్మెల్యే ఆదుకోవడం మర్చిపోలేనిదని క్షతగాత్రులు ఎమ్మెల్యేకు కృత్జతలు తెలిపారు.



## డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ప్రమాదం

- మాలేపూర్ ఘాట్ వద్ద ప్రమాద ఘటన
- డ్రైవర్ నిర్లక్ష్యమేనని పోలీసుల నిర్ధారణ
- కేసు నమోదు, అరెస్టు
- ఇప్పటివరకు ఇద్దరి మృతి
- క్షతగాత్రులకు రిమ్స్‌లో చికిత్స



ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)

నార్నూర్ మండలం మాలేపూర్ శివారులో ఘాట్ సెక్షన్ వద్ద ఆదివారం ఐచర్ బోల్తాపడిన ఘటనలో విచారణ కొనసాగుతుందని ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ తెలిపారు. గుడిహత్నూర్ మ కొండలం పూనగూడ తోషం గ్రామానికి చెందిన డ్రైవర్ కనక శ్రీరామ్ (26) డ్రైవింగ్ లైసెన్స్ లేకుండానే వాహనాన్ని నడిపినట్టు గుర్తించారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారిస్తున్నారు. డ్రైవర్‌పై నార్నూర్‌లో కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

## గాయపడిన వృద్ధురాలు మృతి..

ఇంద్రవెల్లి, జనవరి 20 (ప్రభాత సమాచారం)



నార్నూర్ మండలంలోని మాలేపూర్ ఘాట్ వద్ద ఐచర్ బోల్తాపడిన ఘటనలో తీవ్రగాయలైన వృద్ధురాలు చికిత్స పొందుతూ మృతిచెందింది. వివరాలు ఇలా ఉన్నాయి.. ఇంద్రవెల్లి మండలంలోని సాలేగూడకు చెందిన తొడసం నాగుబాయి(70) గుడిహత్నూర్ మండలం సూర్య గూడలోని బంధువులతో కలిసి జంగుబాయి దేవత ఉత్సవాలకు ఐచర్ వాహనంలో వెళ్తంది. మార్గమధ్యలో ప్రమాదవశాత్తు బోల్తాపడింది. ఈ ఘటనలో తీవ్రగాయాలైన ఆమెను ఆదిలాబాద్ రిమ్స్ కు తరలించి చికిత్స అందించారు. పరిస్థితి విషమించి సోమవారం తెల్లవారుజమున మృతిచెందింది. ఆమె మృతితో సాలేగూడలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతురాలికి కుమారులు సుదర్శన్, మనోహర్ ఉన్నారు.

## క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ రాజర్షి షా

ఐచర్ వాహనం బోల్తా పడిన ఘటనలో గాయపడి రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం పరామర్శించారు. ఘటన వివరాలను తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులను సూచించారు. ఆదివారం జరిగిన ఐచర్ వాహనంలో జంగూ బాయి జాతరకు వెళ్తూ ఘాట్లో ఐచర్ వాహనం బోల్తా పడిన ఘటనలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ అన్నారు. స్థానిక రిమ్స్ ఆస్పత్రిలో 35 మంది చికిత్స పొందుతున్న ప్రతీ వార్డులలో ఉన్న క్షతగాత్రులను పరమార్శించి వారి ఆరోగ్య పరిస్థితి పై వైద్యాధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ ఘటనలో ఇద్దరు చనిపోవడం భాదాకరమని, కొందరికి సర్జరీ చేయడం జరుగుతుందని అన్నారు. వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి ట్రీట్ మెంట్ అందించడం జరుగుతున్నదన్నారు.









# సూసైడ్ స్పాట్‌గా గోదావరి బ్రిడ్జి..!

- బ్రిడ్జిపై ఫెన్సింగ్ ఏర్పాటు కోసం వినతులు
- క్షణికావేశంలో నిర్ణయాలతో కుటుంబాలు ఛిద్రం
- ప్రాణాలకు తెగించి పాడుతున్న స్థానికులు, జాలర్లు, పోలీసులు
- ప్రాణాలు పోతున్నా పట్టించుకోని అధికార యంత్రాంగం
- బ్రిడ్జిపై పహారా కాస్తున్న బాసర పోలీసులు
- వరుస ఘటనలపై నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ఫోకస్
- అయినా ఆగని బలవనర్మణాలు..
- అటు నిజామాబాద్ ఇటు ఆదిలాబాద్
- వారం వ్యవధిలో ఐదుగురి ప్రాణాలు కాపాడిన బాసర పోలీసులు



**ముథోల్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకునే వారికి బాసర గోదావరి బ్రిడ్జి అడ్డాగా మారింది. గలగల పారే గోదారిలో దూకి ప్రాణాలు తీసుకుంటున్నారు. విద్యార్థులు గోదావరిలో దూకి తనువులు చాలిస్తున్నారు. కుటుంబ కలహాలు, ఆర్థిక నష్టాలు, అనారోగ్యం, చదువులో వెనుకబాటు కారణం ఏదైనా పరిష్కారం ఆత్మహత్యనే భావిస్తున్న అభాగ్యులు బాసర గోదావరి బ్రిడ్జినే ఎంచుకుంటున్నారు. సరస్వతీ మాత అనుగ్రహంతో జీవితంలో ఉన్నతస్థాయికి రావాల్సిన వారు గోదారిలో దూకి కాటికి పోతున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 20 నుంచి 30మంది వరకు ఆత్మహత్య ప్రయత్నాలు చేస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. నిజామాబాద్, నిర్మల్, హైదరాబాద్, మహారాష్ట్రలోని నాందేడ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చి గోదావరి పరిసరాల్లో దూకి ప్రాణాలు పోగొట్టుకున్న కేసులు ఇటు నవీపేట్, అటు బాసర పోలీస్ స్టేషన్లలో అధికంగా నమోదవుతున్నాయి. వేధింపులు భరించలేక నిజామాబాద్ పట్టణం న్యాల్‌కల్‌కు చెందిన వేణు, అనురాధలు తమ కూతురితో సహా గోదావరిలో దూకగా అక్కడే ఉన్న స్థానికులు మహిళను కాపాడగా తండ్రి, కూతురులు గల్లంతయ్యారు. ఎంసెట్ కోచింగ్ తరగతులు అర్థం కావడం లేదని, పేరెంట్స్ ఆశలు తీర్చలేక పోతున్నాననే ఆవేదనతో నాగేపూర్‌కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి సూర్య తేజ గోదావరిలో దూకి ప్రాణాలు తీసుకున్నాడు. హైదరాబాద్‌కు చెందిన ఒక వ్యక్తి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నంలో స్థానిక యువకులు రక్షించారు. నవీపేట్ మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు దూకి ప్రాణాలు తీసుకున్నారు. తాజాగా నిజామాబాద్ జిల్లాకు చెందిన శివరాం అనే వ్యక్తి అనారోగ్యంతో కొడుకు చనిపోయాడని గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వారం రోజుల వ్యవధిలో బాసర పోలీసులు ఆత్మహత్యకు యత్నించిన వారిని కాపాడవారు.. కాని కొందరు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకొని కన్నవారికి, కుటుంబానికి తీరని శోకం మిగులుస్తున్నారు. వేధింపులు భరించలేక నిజామాబాద్ పట్టణం న్యాల్ కల్ రోడ్ ఏరియా కు చెందిన వేణు, అనురాధలు తమ కూతురితో సహా గోదావరిలో దూకగా అక్కడే ఉన్న స్థానికులు మహిళను కాపాడగా తండ్రి, కూతుళ్లు గల్లంతయ్యారు. ఎంసెట్ కోచింగ్ తరగతులు అర్థం కావడం లేదని, పేరెంట్స్ ఆశలు తీర్చలేక పోతున్నాననే ఆవేదనతో మండలంలోని నాగేపూర్ కు చెందిన





ఇంటర్మీడియట్ విద్యార్థి సూర్య తేజ గోదావరిలో దూకి ప్రాణాలు తీసుకున్నాడు. హైదరాబాద్ కు చెందిన ఒక వ్యక్తి గోదావరిలో దూకి ఆత్మహత్య చేసుకునే ప్రయత్నంలో స్థానిక యంచగ్రామ యువకులు రక్షించారు. గతంలో నవీపేట్ మండల కేంద్రానికి చెందిన ఇద్దరు యువకులు గోదావరిలో దూకి ప్రాణాలు తీసుకొని కన్నవారికి, కుటుంబానికి తీరని శోకం మిగిల్చారు. ప్రతి సంవత్సరం సుమారు 20 మందికి పైగా, ఈ సంవత్సరం ఏప్రిల్ నెల వరకు సుమారు పది వరకు గోదావరిలో దూకి ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలుస్తోంది. కొన్ని పోలీసులకు సమాచారం లేకుండానే ఘటనలు జరుగుతున్నాయి. గత నెలలో నిజామాబాద్ గౌతమ్‌నగర్‌కు చెందిన ఓ తండ్రి తన ఇద్దరు పిల్లలను గోదావరిలో తోసి తాను గోదావరిలో దూకిన వెంటనే చూసిన ఓ ప్రైవేట్ స్కూల్ టీచర్ స్పందించి జాలరులకు కేకలు వేయగా రక్షించారు. ఇలంటి ఘటనలు తరచుగా జరుగుతున్న పదుల సంఖ్యలో ప్రాణాలు తీసుకుంటున్న అధికార యంత్రాంగం స్పందించకపోవడం పై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ప్రాణాలకు తెగించి రక్షిస్తున్నారు...**

తమ సమస్యలతో గోదావరిలో ఆత్మహత్య ప్రయత్నాలు చేస్తున్న వారిని స్థానిక యంచ గ్రామానికి చెందిన యువత, జాలర్లు ప్రాణాలు తెగించి కాపాడుతున్నారు. ప్రతి సంవత్సరం సుమారు 20 మంది గోదావరి బ్రిడ్జి పరిసరాల్లో గంగలో దూకేందుకు ప్రయత్నించే వారిని కాపాడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఇలా స్థానికుల, జాలర్ల కంటపడిన వారు ప్రాణాలతో బయటపడుతున్నారు. ఎవరూ గుర్తించని వారు తమ ప్రాణాలు వదులుతున్నారు.

**ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలి...**

బాసర గోదావరి పై నవీపేట్ మండలంలోని యంచ నుంచి బాసర వరకు గల బ్రిడ్జిపై రక్షణ గోడ ఎత్తుగా లేక పోవడంతో ఆత్మహత్య చేసుకునే వారికి అనుకూలంగా ఉంటుంది. బ్రిడ్జి పై ఉన్న రక్షణ గోడ ఎత్తు తక్కువగా ఉండడంతో గోదావరిలో దూకడానికి అనువుగా ఉంది. యంచనుంచి బాసర వరకు గల బ్రిడ్జికి ఇరు వైపులా ఎత్తైన రక్షణ గోడ లేక ఫెన్సింగ్ ఏర్పాటుతో ఆత్మహత్యల ప్రయత్నాలు తగ్గే అవకాశం ఉంటుందని భావిస్తున్నారు. ఇరు జిల్లాల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. వీటితో పాటు పోలీస్ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ ఉంటే కొంతమేర ప్రాణాలు కాపాడొచ్చని స్థానికులు కోరుతున్నారు. మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఈ సమస్య పై స్పందించి ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**ఫెన్సింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి..**

గోదావరి బ్రిడ్జి వద్ద ఆత్మహత్యల నివారణకు అధికారులు చర్యలు చేపట్టాలి. గ్రామస్తులు, జాలర్లు బాధితులను కాపాడుతున్నా ఎవరూ గుర్తించని వారు ఎంతో మంది తమ ప్రాణాలు కోల్పోతున్నారు. బ్రిడ్జి వద్ద ఫెన్సింగ్ తో పాటు జాలిని ఏర్పాటు చేయాలి. వీటితో పాటు బ్రిడ్జిపై సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి.



**వరుస ఘటనలతో చలించిన ఎస్పీ జానకీ షర్మిల..**

గోదావరి బ్రిడ్జి వద్ద ఆత్మహత్యలను నివారించేందుకు నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల ఇటీవల బాసర గోదావరి బ్రిడ్డిని పరిశీలించారు. అనుమానస్పందంగా ఎవరూ కనిపించినా అదుపులోకి తీసుకొని విచారించాలని పోలీసులను ఆదేశించారు. అదే విధంగా బ్రిడ్డి చెక్‌పోస్టు ఏర్పాటు చేసి నిరంతరం పోలీసులు నిఘా ఉంచాలని సూచించారు. ఎస్పీ ఆదేశాలకు బాసర పోలీసులు వారం వ్యవధిలో ఐదుగురి ప్రాణాలను కాపాడారు. నిజామాబాద్‌కు చెందిన వారు ఆర్థిక, కుటుంబ కలహాలతో ఆత్మహత్యకు యత్నించ గా వా రికి పోలీస్ స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చి ఇంటికి పంపిస్తున్నారు.

## అనారోగ్యంతో కొడుకు చనిపోయాడని..

### గోదావరిలో దూకి తండ్రి ఆత్మహత్య

**బాసర, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

అనారోగ్యంతో కొడుకు చనిపోయాడని తట్టుకోలేని తండ్రి గోదావరి నదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన బాసరలో చోటుచేసుకుంది. ఎస్సై గణేశ్ కథనం ప్రకారం.. నిజామాబాద్ జిల్లా జాన్కంపేట్ గ్రామానికి చెందిన శివరాం (62)కి భార్య, ఇద్దరు : కుమారులు ఉన్నారు. రెండో కుమారుడు ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. అప్పటి నుంచి తండ్రి శివరాం దిగులుగా ఉంటున్నాడు. అనారోగ్యంతో కొడుకు మృతితో మనోవేదనకు గురయ్యాడు. సోమవారం బాసరకు చేరుకుని గోదావరి నదిలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు గమనించి పోలీసులకు సమాచారం అందించారు. వారు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని బయటకు తీయించారు. పెద్దకుమారుడు సతీశ్ ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు.



## ఆత్మహత్యలకు పాల్పడకుండా చర్యలు

### నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల



బాసర పుణ్య క్షేత్రం వద్ద గోదావరి నది బ్రిడ్జి పై నుండి గోదావరిలోకి దూకి తరచూ ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. బాసర బ్రిడ్జిపై నుంచి కుటుంబాలతో సహా ఆత్మహత్యలు జరిగిన సంఘటనలు ప్రతి ఒక్కరినీ కలచివేసింది. గోదావరి నదిలోకి దూకేందుకు ఆస్కారం లేకపోతే కొంత సమయం గ్యాప్ దొరకడంతో ఆత్మహత్యకు పాల్పడిన వారు తన నిర్ణయాన్ని మార్చుకుంటారని పోలీసుల అభిప్రాయం. అందులో భాగంగా పుణ్యక్షేత్రమైన ఇక్కడ ఇలా ఆత్మహత్యలకు ఆస్కారం లేకుండా నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల చర్యలు చేపట్టారు.

**బ్రిడ్జి పరిశీలన..**

గోదావరి నదిపై ఉన్న బ్రిడ్జిని జిల్లా ఎస్పీ జానకి షర్మిల ఇటీవల పరిశీలించారు. ఆమెతోపాటు భైంసా ఏఎస్పీ అవినాష్ కుమార్, ముధోల్ సీఐ మల్లేష్, ఎస్ఐ గణేష్ తదితరులు ఉన్నారు. బాసర పుణ్య క్షేత్రం నుండి నిజామాబాద్ జిల్లాకు వారధిగా ఉన్న ఈ బ్రిడ్జిపై నిర్మించిన వాల్ చిన్నదిగా ఉండడంతో క్షణకావేశంలో వచ్చిన వారు వెంటనే ఆత్మహత్యకు పాల్పడుతున్నట్లు ఎస్పీ గుర్తించారు. అయితే బ్రిడ్జికు ఇరువైపులా ఇనుప కంచె ఏర్పాటు చేస్తే ఆత్మహత్యలకు వచ్చే వారు మళ్లీ వెనుక్కు తగ్గే అవకాశాలు వుంటాయని ఆమె భావించారు.

**ఇనుప కంచె ఏర్పాటుకు ప్రతిపాదనలు**

గోదావరి నది బ్రిడ్జిపై గతంలో నిర్మించిన వాల్ చిన్నగా ఉండడం ప్రమాదాలకు అనువుగా మారిందని అన్నారు. వాల్ కు ఐదు ఫీట్ల ఎత్తుతో ఇనుప కంచే ఏర్పాటుకు ప్రతిపాదనలు చేస్తున్నట్లు తెలిపారు. దీంతోపాటు నదిపై సీసీ కెమెరాలు అమర్చి స్థానిక పోలీస్ స్టేషన్‌కు అనుసంధానం చేసి నిరంతరం పర్యవేక్షిస్తూ పోలీసు సిబ్బంది మహిళ హెూంగార్డులను అందుబాటులో ఉంచుతామని అన్నారు. ప్రతిరోజు గోదావరి నదిపై బ్లూ కోట్ సిబ్బంది పర్యవేక్షిస్తుంటారని పేర్కొన్నారు.





# స్కూల్ టీచర్‌పై క్రష్ ఉండేది

**- మీనాక్షి చౌదరి**

నటి మీనాక్షి చౌదరి ఈ మధ్య వరుసగా హిట్లు అందుకుంటుంది. గతేడాది విజయ్ గోట్, లక్కీ భాస్కర్‌తో హిట్లు అందుకున్న ఈ భామ తాజాగా సంక్రాంతికి వస్తున్నాం అనే సినిమాతో సూపర్ హిట్ అందుకుంది. విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా వచ్చిన ఈ సినిమాను అనిల్ రావిపూడి దర్శకత్వం వహించారు. దిల్ రాజు ఈ సినిమాను నిర్మించాడు. జనవరి 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం పాజిటివ్ టాక్‌తో దూసుకుపోతుంది. ఈ సందర్భంగా మూవీ సక్సెస్‌కి సంబంధించి ఇంటర్వ్యూ నిర్వహించింది చిత్రయూనిట్. అయితే ఈ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి మాట్లాడుతూ.. తనకు స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని చెప్పుకొచ్చింది. మనందరికీ స్కూల్ లేదా కాలేజీ టైంలో క్రష్ ఉంటుందని.. ఇది అబ్బాయిలకే కాదు అమ్మాయిలకు కూడా ఇలా ఉంటుంది. నాకు కూడా నా స్కూల్ టైంలో ఒక టీచర్ మీదా క్రష్ ఉండేదని అతడంటే చాలా ఇష్టమని మీనాక్షి తెలిపింది. కాగా ఇందుకు సంబంధించిన వీడియో వైరల్‌గా మారింది.




# ఆసక్తి రేకెత్తిస్తున్న భైరవం టీజర్

బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్న చిత్రం భైరవం. ఉగ్రం ఫేం విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్న ఈ ప్రాజెక్ట్‌లో అదితీశంకర్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. భైరవం నుంచి ఇప్పటికే విడుదల చేసిన బెల్లంకొండ శ్రీనివాస్, నారా రోహిత్, మంచు మనోజ్ ఫస్ట్ లుక్ పోస్టర్లు సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నాయి. ముందుగా ప్రకటించిన ప్రకారం టీజర్ విడుదల చేశారు మేకర్స్. భైరవం టీజర్‌ను విడుదల చేశారు. రాత్రి నాకొక కల వచ్చింది. చుట్టు తెగిపడిన తలలు, మొండాలు.. అంటూ సాగే సంభాషణలతో మొదలైంది టీజర్. దూరంగా మృత్యువు తెలియని జయించిన కృష్ణుడిలా శంఖం పూరించుకుని వెళ్లిపోతున్న శ్రీను.. ఈ ఊరిని కాపాడటానికి వారాహి అమ్మవారు.. ఆ అమ్మగుడిని కాపాడటానికి నానమ్మ ఉండగా నాకేమవుతుందమ్మా అంటున్నాడు నారా రోహిత్. అమ్మవారి గుడిని కాపాడే నేపథ్యంలో సినిమా ఉండబోతున్నట్టు టీజర్‌తో హింట్ ఇస్తున్నాడు డైరెక్టర్. ఇక శ్రీనుగాడి కోసం నా ప్రాణాలిస్తా.. వాడి జోలికెవడైనా వస్తే కొడకా ప్రాణాలు తీస్తానంటున్నా మనోజ్. ఈ మూవీకి శ్రీచరణ్ పాకాల సంగీతం అందించాడు. థ్రిల్లింగ్ యాక్షన్ ప్యాక్‌డ్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న భైరవంలో మనోజ్ గజపతిగా కనిపించనుండగా.. నారా రోహిత్ వరద పాత్రలో కనిపించబోతున్నాడు. మంచు మనోజ్, నారా రోహిత్, బెల్లంకొండ పాత్రలు మాస్ అప్పీల్‌తో ఉండబోతున్నట్టు టీజర్ క్లారిటీ ఇచ్చేసింది. ఈ మూవీని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధా మోహన్ నిర్మిస్తుండగా.. శ్రీచరణ్ పాకాల సంగీతం అందిస్తున్నాడు



## బులుగు బ్రాలో యంగ్ బ్యూటీ కవ్వింత

క్యూట్ ఎక్స్‌ప్రెషన్స్ తో కిల్ చేయడంలో త్రిధా చౌదరి తర్వాతే! త్రిషకు మోడ్రన్ వెర్షన్ లా కవ్విస్తుంది ఈ బ్యూటీ. టాలీవుడ్ యంగ్ హీరోల సరసన వరుసగా అవకాశాలు అందుకుంది. 'సూర్య వర్సెస్ సూర్య' చిత్రంలో నిఖిల్ సరసన నటించిన ఈ భామ ఆ తర్వాత 'మనసుకు నచ్చింది' అనే చిత్రంలోనూ నటించింది. సెవెన్, అనుకున్నదొక్కటి అయినదొక్కటి చిత్రాల్లోను నటించింది. జయాపజయాలకు అతీతంగా నేటితరం హీరోలకు త్రిధా మంచి ఆప్షన్.

ఇటీవల స్పాట్ లైట్ అనే వెబ్ సిరీస్ లో త్రిధా అందాలు ఆరబోసిన తీరు చర్చగా మారింది. వెబ్ సిరీస్ ఆద్యంతం వేడెక్కించే లిప్ లాక్ లతో గుబులు పెంచింది. ఆ తర్వాత బాలీవుడ్ లో 'షంషేరా'లాంటి భారీ చిత్రంలోనూ నటించింది. కానీ ఇవేవీ తన ఫేట్ ని మార్చలేకపోయాయి. వీటన్నిటినీ మించి త్రిధా పట్టుదల ఆశ్చర్యపరుస్తోంది. సోషల్ మీడియాల్లో ఈ భామ జరంత స్పీడ్ కనబరుస్తోంది. ఇన్ స్టాలో నిరంతరం వేడెక్కించే ఫోటోషూట్లతో తన ఫాలోవర్స్ ని యంగేజ్ చేస్తోంది. తాజాగా త్రిధా షేర్ చేసిన కొత్త ఫోటోగ్రాఫ్ గుండెల్లో గుబులు పెంచుతోంది. ఈ ఫోటోగ్రాఫ్ లో త్రిధా బ్లూ అండ్ బ్లూ లుక్ లో కనిపించింది. శరీరాన్ని అతుక్కుపోయే బ్లూ టాప్ ని ధరించి, టైట్ ట్రాక్ లో హీట్ పెంచింది త్రిధా. త్రిధా ఫోటోషూట్ ఇప్పుడు యూత్‌లో హాట్ టాపిక్ గా మారింది. క్యూట్ బ్యూటీ సో హాలి అంటూ ఫ్యాన్స్ ఘాటైన కామెంట్లు చేస్తున్నారు. త్రిధా అందచందాలకు ముగ్ధులవుతున్నారు. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్ ని వాట్సాపుల్లోను జోరుగా వైరల్ చేస్తున్నారు.

# మన ఖర్జూరం చింతచిగురు!

చిన్నచూపునకు గురవుతున్న చింతచిగురు ఖర్జూరమంత విలువైనది. నేటికీ పల్లెల ఎల్లలుదాటి పట్టణాలకు చేరి చిగురు ప్రియులకు రుచి తీరుస్తోంది. పేరులోనే చింత గానీ..ఇంటిల్లిపాదికీ ఆరోగ్యదాయకం. నిత్యావసరాల్లో చేరిన చింతతో మానవాళికి విడదీయలేని బంధం ఉంది. చింత చెట్టున్న ఇంట్లో చింతలే ఉండవని పెద్దలంటుంటారు. చింత చచ్చినా పులుపు చావలేదన్న సామెత కూడా ఉంది. చింతచెట్టు చిగురును చిన్నదాని పొగరుతో పోల్చాడు ఓ సినీ కవి. చింతపల్లి, చింతకాని, చింతలపల్లి, చింతకొమ్మదిన్నె, చింతలపూడి . .ఇలా చింతపేరుతో ఉన్న గ్రామాలనేకం. అటువంటి చింత విశేషాల ప్రత్యేకం.

## ఆరోగ్యపు ఇగురు

### తగ్గని ఆదరణ.. మార్కట్లో పెరిగిన చిగురు విక్రయాలు

ఈ వృక్షజాతి ఫాంబేసీ కుటుంబంలో సిసాల్పినాయిడే ఉపకుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయ నామం **టామరిండస్ ఇండికా**. చింత చెట్టులోని ప్రతిభాగమూ మానవాళికి ఉపయోగమే.

జిల్లా వాప్తంగా చింతచిగురు అమ్మకాలు బాగా సాగుతున్నాయి. రుచికి..రుచి, ఆరోగ్యానికి సహకరించే చిగురు కావడంతో విక్రయాలు పెరిగాయి. ఏడాదిలో ఒక సీజన్లోనే కనిపించే ఈ చింతచిరుగు వారం పది రోజులుగా మార్కెట్లో లభ్యమవుతోంది. శిరివెళ్ల మండలం కోటపాడు, వీరారెడ్డి పల్లె, గోవిందపల్లె, కామినేనిపల్లె, మహదేవపురం, గుండంపాడు తదితర పల్లె ప్రజలు ఆకు సేకరించి వంటకాల్లో ఉపయోగిస్తుండగా.. మరి కొందరు సుమారు 40అడుగుల ఎత్తులో చిటారు కొమ్మలలో ఉన్న చిగురు కోసి అమ్ముకుంటూ ఎంతో కొంత సంపాదించుకుంటున్నారు. ప్రధానంగా ఈ కాలంలో విరివిగా లభ్యమయ్యే చింత చిగురుతో ఎన్నో లాభాలు ఉన్నాయి. రుచికరమైన ఆహారంగానే కాక దీన్ని తినడం వలన మనకు ఆరోగ్యం కూడా కలుగుతుందని వైద్యులు చెబుతున్నారు.



శిరివెళ్ల గ్రామంలో చిగురు సేకరిసున్న మహిళలు

### చింతే కదా..అనుకోకండి!

- చింత పువ్వులతో పప్పు,చట్నీ చేసుకోవచ్చు.
- చింతచిగురులో రొయ్యలు కలిపి వండితే ఆ రుచే వేరు.
- వంకాయల్లో చిగురు వేసి చేసిన కూర బావుంటుంది.
- చింతచిగురు ఎక్కువగా దొరికినప్పుడు దాన్ని కచ్చా..పక్కాగా రుబ్బుకుని వడల ఆకారంలో చేసి..ఎండబెట్టుకుని భద్రపరచుకోవాలి. ఇవి నెలలకు నెలలు నిలువ ఉంటాయి. చింతపండు వేయడం కన్నా వీటిని ఉపయోగిస్తే.. ఆ కూరలు అద్భుతంగా ఉంటాయి.
- కొత్త చింతపండు కంటే పాత చింతపండు వాడడం ఆరోగ్యకరం
- చింతపండును ఎండలో కొద్దిసేపు ఉంచిన తరువాతే వాడుకోవాలి. ఇందులో ఉండే పుల్లలు, గింజలు తీసి భద్రపరిస్తే పురుగుపట్టదు.





- ✍ ఈజిప్షులో చింతరసాన్ని శీతల పానీయంగా తాగుతారు.
- ✍ ఫిలిప్పైన్స్‌లో మలేరియా నివారణకు చింతాకుతో చేసిన టీని వాడతారు.
- ✍ ఆసియాలో కంచు, రాగి పాత్రలను శుభ్రం చేయడానికి ఎక్కువగా చింతపీచును ఉపయోగిస్తారు.



### గింజలతోనూ ఉపయోగం..

ఆయుర్వేద పరంగా చింత గింజలు ఎంతో విలువైనవి.

- గ్లాసు నీటిలో ఒక చెంచా చింతగింజల పొడిని కలిపి ప్రతి రోజూ తాగితే... రక్త స్రావం తగ్గుతుంది.
- చింతపిక్కల పొడిలో పంచదార కలుపుకుని వారం రోజులు తింటే వీర్యస్కలనం తగ్గి... వీర్యాభివృద్ధి జరుగుతుంది.
- చింత బొగ్గులపొడిలో నువ్వుల నూనె కలిపి కాలిన గాయాలకు రాస్తే.. త్వరగా మానతాయి.
- 120 గ్రాముల చింతపండు రసంలో ఆరు గ్రాముల పంచదార కలిపి కొన్ని రోజులు తాగితే తలతిరగడం తగ్గుతుంది.
- చింత గింజల పొడి డయేరియాను నివారిస్తుంది. చాలామంది ఇళ్లలో స్టోర్ చేసుకుంటారు.
- చింతలో ఉన్న రకాల్లో తీపి చింత ఒకటి. ఆ రకపు పండ్లతో శీతలపానీయాలు తయారవుతాయి. పులుపు చింతతో ఊరగాయాలు మామూలే.. ఇవి ప్రపంచ మార్కెట్లో మంచి గుర్తింపును పొందాయి.

### దేశీయ వంటకాల్లో..

దక్షిణభారతదేశపు వంటకాల్లో చింత ప్రధానపాత్ర పోషిస్తుంది.

**చింతాకు..:** లేత చింతచిగురును ఆకుకూరలు మాదిరిగా ఉపయోగిస్తారు. చింతచిగురు పప్పుకు ఉన్న రుచి మనకు కొత్తకాదు.

**చింతకాయ..:**చింతకాయ.. పచ్చడి చేసుకోవచ్చు.

**చింతపండు..:** దీని పులుసును పుల్లదనం కోసం చాలా పదార్థాలలో వాడతారు. కూరలు, సాస్, పచ్చళ్లు, కొన్ని పానీయాల తయారీకి ఉపయోగిస్తారు. పులిహోర ప్రాముఖ్యం గురించి చెప్పేదేముంది. రసం, సాంబారు, రకరకాల పులుసుల్లో ఉపయోగిస్తారు.

**చింతపిక్కలు..:**... వీటి పొట్టుతీసి, మెత్తటి చూర్ణంగా చేసి.. బిస్కట్ల తయారీలో ఉపయోగిస్తారు. జిగురు తయారు చేసేందుకు కూడా దీన్ని వాడతారు. గతంలో సినిమా పోస్టర్లు అంటించడానికి వీటితో తయారు చేసిన జిగురునే వాడేవారు.

**చింతకొమ్మలు..:** చాలా బరువును మోయగలవు.. వీటిని పట్టుకుని వేళాడవచ్చు.. పాఠశాలల్లో నాటి విద్యార్థులకు చింతబరిగెల పూజ తెలుసు.

**చింతకలప..:** వంటచెరకుగానే దీన్ని ఎక్కువగా ఉపయోగిస్తున్నా.. ఇటుకల తయారీ పరిశ్రమల్లో, ఎరుపు రంగులో దృఢంగా ఉంటుంది కనుక ఇంటి సామాన్ల తయారీలోనూ ఉపయోగిస్తారు.

**చింతచెట్టు..:** పాత కాలంలో రహదారులకు ఇరువైపులా నీడ కోసం పెంచేవారు..

- ముదిరిన చింతకాయలు పచ్చడికి ఉపయోగం.
- లేత చింతకాయల చెట్నీ అద్భుతంగా ఉంటుంది.
- చింతచిగురుతో రుచి.. అదరహా!



### వైద్య పరంగానూ ఎన్నో ఉపయోగాలు..

- గింజలు, ఉట్టి తీసిన 100 గ్రాముల చింతపండు 283 కెలరీల శక్తిని ఇస్తుంది.
- ఆకలి మందిగిస్తే..ఉదయాన్నే నాలుగైదు చెంచాల చింతపండు రసాన్ని తాగితే ఉపయోగం.
- చింతపండు రసాన్ని ఉడికించి.. గోరువెచ్చగా రాసుకుంటే బెణుకులు, నొప్పులు తగ్గుతాయి.
- భోజనానంతరం రసం వాడితే.. జీర్ణశక్తి పెరుగుతుంది.
- అజీర్తి ఇబ్బందులు ఎదుర్కొనే వారు.. గ్లాసుడు పాలలో కాచి చల్లార్చిన చింతపండు రసాన్ని నాలుగైదు చుక్కలు వేస్తే.. అవి ఇరిగిపోయి పైన నీళ్లు తేలతాయి. ఆ నీటిని రోజుకు రెండు , మూడు పూటలు తాగితే మీ అజీర్తి మటుమాయం.
- నీడలో ఆరబెట్టిన చింతచిగురు పొడిని కూరల్లోనూ వాడుకోవచ్చు. ఇది రక్తహీనతను నివారిస్తుంది. రక్తం పెరిగేలా చేస్తుంది.
- చింతచిగురు రసంలో పటికబెల్లం కలిపి తాగితే కామెర్ల నివారణకు ఉపయోగపడుతుంది. వాతాన్ని హరిస్తుంది. మూల వ్యాధులకు ఉపశమనం లభిస్తుంది.
- చింత చిగురులో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. దీంతో ఇది సహజ సిద్ధమైన లాక్సేటివ్గా పనిచేసి విరేచనం సులభంగా అయ్యేలా చేస్తుంది. మల బద్ధకం సమస్య తొలగి పోతుంది. ఫైల్స్ ఉన్న వారికి కూడా చింత చిగురు బాగానే పనిచేస్తుంది. ఫినాల్స్, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండడం వలన చింత చిగురు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి అదే క్రమంలో మంచి కొలెస్ట్రాల్ను పెంచుతుంది. వణుకుతూ వచ్చే జ్వరం తగ్గాలంటే చింత చిగురును వాడాలి. చింత చిగరును ఉడికించిన నీటిని పుక్కిలిస్తే గొంతు నొప్పి, మంట, వాపు తగ్గుతాయి.
- చింత చిగరులో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇందువల్ల ఇది రోగ నిరోధక శక్తిని పటిష్టం చేస్తుంది. ఆర్థరైటీస్ సమస్యతో బాధపడుతున్న వారికి ఇది మేలు చేస్తుంది. శరీరంలోని వ్యర్థాలను బయటికి పంపే గుణాలు చింత చిగురులో ఉన్నాయి. ఇది యాస్ట్రిజెంట్లా పనిచేస్తుంది.







# లాంగ్ టెన్నిస్ పోటీలు ప్రారంభించిన సీపీ శ్రీనివాస్





**మంచిర్యాల, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

తెలంగాణ రాష్ట్ర స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ పోటీలు కోసం క్రీడాకారుల ఎంపికకై కాళేశ్వరం జోన్ స్థాయి లాంగ్ టెన్నిస్ పోటీలు రామగుండం పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో సోమవారం రామగుండం సీపీ శ్రీనివాస్ పోలీస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొంటారన్నారు. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, ఎవరు ప్రతిభ కనబరిచారన్నది ముఖ్యమన్నారు. క్రీడల ద్వారా శారీరక దారుఢ్యం పెరగడంతో పాటు, పనిఒత్తిళ్ళను అధిగమించి ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచి కాలేశ్వరం జోన్ తరుపున రాష్ట్ర స్థాయిపోటీలలో పాల్గొని అక్కడ కూడా కాళేశ్వరం జోన్‌కు అత్యధిక పతకాలు సాధించి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, ఏఆర్ ఏసీపీలు ప్రతాప్, సుందర్ రావు, ఆర్ఐలు దామోదర్, శ్రీని వాస్, మల్లేశం, సంపత్, ములుగు ఆర్ఐ సంతోష్, పీ జికల్ డైరెక్టర్స్ శ్రీనివాస్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# 'మెస్రం' పాదయాత్రకు విరామం

## ఆచారం ప్రకారం గ్రామాలకు వెళ్లిన వంశీయులు

**ఇంద్రవెల్లి, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 28న నాగోబా ఆలయంలో చేపట్టనున్న మహాపూజకు అవసరమయ్యే గంగాజలంను పాదయాత్ర ద్వారా సేకరించిన మెస్రం వంశీ యులు ఆదివారం రాత్రి మండలంలోని దొడందా కు చేరుకున్న విషయం విదితమే. గ్రామ పొలిమేర 'ఉన్న చెట్టుపై గంగాజలాన్ని భద్రపరిచారు. అనంతరం పాదయాత్రకు విరామం ఇచ్చి సోమవారం ఉదయం తమ తమ గ్రామాలకు వెళ్లిపోయారు. ఈ నెల 24న మళ్లీ ఇక్కడికి చేరుకుంటారు. భద్రపరిచిన గంగాజలంతో తిరిగి పాదయాత్రగా ఇంద్రవెల్లిలోని ఇంద్రాదేవి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అదేరోజు రాత్రి కేస్లాపూర్ సమీపంలో గల మర్రిచెట్టు వద్దకు చేరుకుని బస చేస్తారు. అక్కడే మూడు రోజుల పాటు తూమ్ పూజలు నిర్వహించనున్నట్లు మెస్రం వంశ పెద్దలు తెలిపారు. 28న నాగోబా ఆలయానికి చేరుకుని గంగాజలంతో నాగోబాను శుద్ధి చేసి జాతర ప్రారంభించనున్నట్లు పీఠాధిపతి తెలిపారు.



# జిన్నింగ్ మిల్లులో భారీ అగ్ని ప్రమాదం

## జైనూర్‌లో ఘటన - వేల క్వింటాళ్ల పత్తి దగ్ధం - రూ.కోటి నష్టం



**జైనూర్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

మండల కేంద్రంలోని సర్రాన్ జిన్నింగ్ మిల్లులో సోమవారం మధ్యాహ్నం భారీ అగ్ని ప్రమాదం జరిగింది. పత్తి విక్రయించేందుకు వచ్చిన ఐచర్ వాహనంలో పత్తిని అన్ల్ చేసే క్రమంలో సైలెన్సర్ నుంచి వెలువడిన నిప్పురవ్వలు పత్తికి అంటుకుని మంటలు చెలరేగాయి. క్షణాల వ్యవధిలో వ్యాపించడంతో పత్తి నిల్వలు భారీగా దగ్ధమయ్యాయి. నిర్వాహకులు మంటలార్పేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అగ్నిమాపక సిబ్బంది ఆలస్యంగా రావడంతో అప్పటికే వేల క్వింటాళ్ల పత్తి అగ్నికి ఆహుతైంది. ప్రమాదంలో రూ.కోటి పైగా నష్టం వాటిల్లినట్లు తెలుస్తోంది. జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్, నాయకులతో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. దట్టమైన పొగ మంటలు చెలరేగడంతో ప్రజలు జిన్నింగ్ మిల్లు వద్ద భారీగా గుమిగూడారు. ప్రమాద నష్టంపై పంచనామా నిర్వహించి వివరాలు వెల్లడిస్తామని అధికారులు, నిర్వాహకులు తెలిపారు. ప్రమాదంలో సుమారు కోటి రూపాయల విలువైన పత్తి దగ్ధమైనట్లు తెలుస్తోంది.

## బ్యాంకుల భద్రతకు

# పటిష్టమైన చర్యలు

## నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల




**నిర్మల్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

బ్యాంకులు, ఏటీఎంల భద్రతకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఎస్పీ జానకీ షర్మిల సూచించారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రధాన పోలీస్ కార్యాలయంలో అన్ని బ్యాంకుల అధికారులు, పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులు వారి పరిధిలోని బ్యాంకులను ఆకస్మిక తనిఖీ చేయాలన్నారు. బ్యాంకు పరిసర చెట్టు ప్రాంతాలను, లాకర్లను, వాటి పనితీరును పరిశీలించాలన్నారు. బ్యాంక్ అధికారులు ప్రతీరోజు బ్యాంకు మూసే ముందు లాకర్లు, అలారం సిస్టమ్ సరిగ్గా పని చేస్తుందో లేదో చూసుకోవాలన్నారు. ఏటీఎంల వద్ద అన్ని వైపులా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలీస్ శాఖ అనునిత్యం బ్యాంకర్లకు అందుబాటులో ఉండి భద్రత చర్యలను పర్యవేక్షించాలని సూచించారు. బ్యాంకుల పరిధిలో ఏమైనా భద్రత సమస్యలు తలెత్తితే పోలీస్ శాఖ వారికి సమాచారం అందించాలన్నారు. అనుమానాస్పదంగా కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీలు ఉపేంద్రరెడ్డి, రాజేష్ మీనా, లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేషన్‌లో మా గ్రామాన్ని

# విలీనం చేయొద్దంటూ ఆందోళన

## నర్సింగాపూర్ గ్రామస్తుల నిరసన - అధికారుల హామీతో విరమణ



**మంచిర్యాల, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

హాజీపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామాన్ని మంచిర్యాల కార్పొరేషన్లో విలీనం చేయొద్దంటూ గ్రామస్తులు ఆందోళన బాటపట్టారు. సోమవారం గ్రామంలో సమావేశమై విలీనాన్ని అడ్డుకోవాలని నిర్ణయించారు. గ్రామ పంచాయతీగానే కొనసాగించాలంటూ గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో జాతీయ రహదారిపై ధర్నాకు కాలినడకన బయల్దేరారు. దీంతో మంచిర్యాల ఏసీపీ ప్రకాశ్, హాజీపూర్ తహసీల్దార్ శ్రీనివాసరావుదేశ్పాండే సంఘటన స్థలానికి చేరుకుని నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా గ్రామస్తులు వినకపోవడంతో ధర్నా చేపడితే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. దీంతో జాతీయ రహదారి పక్కన బైఠాయించారు. కలెక్టర్ వచ్చేవరకు ఆందోళన కొనసాగిస్తామంటూ మూడు గంటలపాటు నిరసన వ్యక్తం చేశారు. సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా చూస్తామని తహసీల్దార్, ఏసీపీ హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

## విద్యాశాఖ ఏడీగా

# వేణుగోపాల్ గౌడ్ నియామకం

**ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

జిల్లా విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా కే.వేణుగోపాల్ గౌడ్ నియామకమ య్యారు. నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ డైట్ కళాశాల సూపరింటెండెంట్గా పనిచేస్తున్న ఆయనకు ఏడీగా పదోన్నతి కల్పించిన ప్రభుత్వం జిల్లాకు బది లీ చేసింది. ఈ మేరకు సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. డీఈవో ప్రణీత, సెక్టోరియల్ అధికారులు జే.నారాయణ, సుజాత్ అలీ, ఉద యశ్రీ సూపరింటెండెంట్లు రమణ, మధుసూదన్లు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు. స్థానిక ప్రభుత్వ డైట్ కళాశాల సూపరింటెండెంట్గా పనిచేస్తున్న భోజన్నకు ఏడీగా పదోన్నతి కల్పించిన ప్రభుత్వం ఆయనను వికారాబాద్ జిల్లాకు బదిలీ చేసింది. ఆయన స్థానంలో పరీక్షల విభాగంలో పనిచేస్తున్న మమతను సూపరింటెండెంట్‌గా బదిలీ చేశారు.




# రైతు కుటుంబాన్ని పరామర్శించిన కలెక్టర్

**ఆదిలాబాద్, జనవరి 20 (ప్రభాత సమాచారం)**

ఇటీవల ఐసీఐసీ బ్యాంకులో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న బేల మండలం రేణిగూడకు చెందిన రైతు జాదవ్ దేవరావ్ కుటుంబాన్ని సోమవారం కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క ఆదేశాల మేరకు రైతు ఆత్మహత్యకు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని వారికి భరోసా ఇచ్చారు.

